# మన ప్రజావాణి

manaprajavaani.net

Follow us on :

సమగ్ర తెలుగు దిన పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 305 | సోమవారం , నవంబర్ 03, 2025 , | పేజీలు -12 | వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



విలేకరులు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న

మన ప్రజావాణి సమగ్ర తెలుగు దిన పత్రిక, మన ప్రజావాణి NEWS TV కు

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.

( అనుభవం గల వారికి ప్రాధాన్యత )

మన ప్రజావాణి సమగ్ర తెలుగు దిన పత్రిక | మన ప్రజావాణి NEWS TV

Ph: 9440032006




# మన మహిళలు విశ్వవిజేతలు



## ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్

ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో గెలుపు

షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో -ఐసీసీ 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్





**ముంబయి**

స్వప్నం సాకారమైంది. మహిళల క్రికెట్‌కు మరో అగ్రజట్టు వచ్చేసింది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్ అవతరించింది. 2005, 2017లో ఊరించిన ఐసీసీ ప్రపంచకప్‌ను మనోళ్లు 2025లో పట్టేశారు. భారత మహిళల జట్టుకు ఇదే తొలి ఐసీసీ ప్రపంచకప్ టైటిల్ విజయం.అమ్మాయిలు సాధించారు. అందని ద్రాక్ష అనుకున్న ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను దక్కించుకున్నారు. ఈ జట్టుతో విజేతగా నిలువటం సాధ్యమేనా అనుకునే దశ నుంచి భారత మహిళల క్రికెట్ దశ దిశను మార్చుతున్న జట్టు ఇదే అనే స్థాయికి హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఎదిగింది. తొలిసారి టైటిల్ పోరుకు చేరుకున్న దక్షిణాఫ్రికా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. షెఫాలీ వర్మ (87, 2/36), దీప్తి శర్మ (58, 5/39) బ్యాట్‌తో, బంతితో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుత ప్రదర్శన చేశారు. షెఫాలీ, దీప్తి అర్ధ సెంచరీలతో తొలుత 298 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్.. వికెట్ల వేటలో ఆ ఇద్దరి మాయాజాలంతో దక్షిణాఫ్రికాను 246 పరుగులకు కుప్పకూలింది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్ చాంపి2లో.

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి



2లో.

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

- ఇబ్రహీంపట్నంలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న సిట్
- భారీ పోలీసు బందోబస్తు మధ్య నాటకీయ పరిణామాలు
- రాజకీయ కక్షతోనే తనను ఇరికించారన్న జోగి రమేశ్
- ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన జోగి అరెస్టు

**అమరావతి :** నకిలీ మద్యం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు ఏపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. ఈ రోజు ఉదయం భారీ పోలీసు బలగాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంటికి చేరుకున్నారు. మిగతా 2లో.



## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

### ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లినరాకెట్
- భారత నావికాదళానికి చెందిన
- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



మిగతా 2లో.

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం **సీఎంఎస్-03** ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

- హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

**హైదరాబాద్, నవంబర్ 2:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. మిగతా 2లో.



## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

- ఈనెల 4న కృష్ణా జిల్లాలో మాజీ సీఎం పర్యటన
- పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నంలో పర్యటించనున్న జగన్
- దెబ్బతిన్న పంటల పరిశీలన
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం ఆయన కృష్ణా జిల్లాలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. మిగతా 2లో.

# మన మహిళలు విశ్వవిజేతలు

**ముంబయి**

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీ మన సొంతమైంది. గ్రూప్ దశలో మిశ్రమ ప్రదర్శనతో కంగారు పెట్టినా.. సెమీఫైనల్లో అసమాన రీతిలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఆదివారం ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. బ్యాట్, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ దక్షిణాఫ్రికాపై పైచేయి సాధించిన భారత్ తొలిసారి ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడింది. స్పిన్నర్లు దీప్తి శర్మ (5/39), షెఫాలీ వర్మ (2/36) కలిసి ఏడు వికెట్లతో మాయాజాలం సృష్టించగా 299 పరుగుల భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ (101, 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో ఒంటరి పోరాటం చేసినా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం దక్కలేదు. టజ్మిన్ బ్రిట్స్ (23), సునె లుస్ (25), అనెరి డెర్క్‌సెన్ (35)లు మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగులు చేసింది.

షెఫాలీ వర్మ (87, 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58, 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో రాణించారు. స్మృతీ మంధాన (45, 58 బంతుల్లో 8 ఫోర్లు), రిచా ఘోష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్ ఖకా (3/58) మూడు వికెట్లు పడగొట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన షెఫాలీ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. అంతకుముందు, వర్షంతో ఫైనల్ మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ఆరంభమైంది. రిజర్వ్ డే అందుబాటులో ఉన్నా.. ఎటువంటి ఓవర్ల కోత లేకుండా ఆదివారమే అంతిమ పోరు ముగిసింది.






### షెఫాలీ, దీప్తి దూకుడు

వర్షం ప్రభావిత మ్యాచ్‌లో టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పిచ్‌పై తేమ, పదునైన పేస్‌తో ఆరంభంలో వికెట్లు ఆశించిన సఫారీలకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతీ మంధాన (45) చెక్ పెట్టారు. సావధానంగా ఆడిన ఓపెనర్లు పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 64 పరుగులు జోడించారు. మంధాన, షెఫాలీ మెరవటంతో తొలి వికెట్‌కు భారత్ 104 పరుగులతో అదిరే ఆరంభం అందుకుంది. అర్ధ సెంచరీ ముంగిట స్మృతీ నిష్క్రమించినా.. షెఫాలీ జోరు తగ్గలేదు. 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే అర్ధ శతకం సాధించింది. సెమీస్ స్టార్ జెమీమా రొడ్రిగ్స్ (24)తో కలిసి షెఫాలీ మరో 62 పరుగుల భాగస్వామ్యంలో మెరిసింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన షెఫాలీ వన్డేల్లో కెరీర్ ఉత్తమ స్కోరు సాధించింది. 166/1తో భారీ స్కోరు దిశగా సాగుతున్న భారత్‌ను ఖకా నిలువరించింది. వరుసగా షెఫాలీ, జెమీమా రొడ్రిగ్స్‌ను సాగనంపి సఫారీలను రేసులోకి తెచ్చింది. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (20) సహా ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ (12) అంచనాలను అందుకోలేదు.

ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58), వికెట్ కీపర్ రిచా ఘోష్ (34) ఆఖర్లో భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. సహజశైలిలో నెమ్మదిగా ఆడిన దీప్తి వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 53 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించింది. రిచా ఘోష్ కాస్త వేగంగా ఆడింది. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధనాధన్ షో చూపించింది. దీంతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిల్‌లో (11-40 ఓవర్లు) 4 వికెట్లకు 165 పరుగులు చేసిన భారత్.. ఆఖరు పది ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు సాధించింది. ఆరంభంలో షెఫాలీ, మంధాన%ఞా% ఆఖర్లో దీప్తి శర్మ, రిచా ఘోష్‌లు బాధ్యతాయుత ఇన్నింగ్స్‌లు ఆడారు. సఫారీ బౌలర్లలో ఖకా (3/58) మూడు వికెట్లతో రాణించింది.

### లారా పోరాటం వృథా




ప్రపంచకప్ ఫైనల్. సఫారీ లక్ష్యం 299 పరుగులు. డివై పాటిల్ స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలం. అయినా, టైటిల్ పోరు ఒత్తిడిలో ఛేదన అంత సులువు కాదు. ఓపెనర్లు లారా వోల్వార్ట్ (101), టజ్మిన్ బ్రిట్స్ (23) చక్కటి భాగస్వామ్యం అందించారు. తొలి వికెట్‌కు ఓపెనర్లు 52 పరుగులు జోడించారు. వికెట్ల మధ్య పరుగులో సమన్వయ లోపంతో బ్రిట్స్ రనౌట్‌గా నిష్క్రమించింది. పవర్‌ప్లే ఆఖరు ఓవర్లో భారత్ బ్రేక్ సాధించింది. ఆ తర్వాత శ్రీ చరణి మాయ చేసింది. ప్రమాదకర అన్నెకె బాచ్ (0)ను ఎల్బీగా అవుట్ చేసింది. దీంతో 62/2తో దక్షిణాఫ్రికా ఒత్తిడిలో పడింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ ఓ ఎండ్‌లో నిలబడింది. దూకుడుగా ఆడుతూ రన్‌రేట్‌ను నియంత్రణలో ఉంచింది. సునె లుస్ (25), లారా జోడీ మూడో వికెట్‌కు 51 బంతుల్లో 52 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇక్కడే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ మంత్రాంగం పని చేసింది. పార్ట్‌టైమ్ స్పిన్నర్ షెఫాలీ వర్మ చేతికి బంతిని ఇచ్చిన హర్మన్‌కౌర్.. వరుస ఓవర్లలో వికెట్లు రాబట్టుకుంది. లుస్ రిటర్న్ క్యాచ్‌తో నిష్క్రమించగా.. మారిజానె కాప్ (4) లెగ్‌సైడ్ షాట్‌కు వెళ్లి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చింది. షెఫాలీ వరుస ఓవర్ల వికెట్లు దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టింది. అనెరి డిర్క్‌సెన్ (35), లారా ఆరో వికెట్‌కు 61 పరుగులు జోడించి సఫారీ శిబిరంలో ఆశలు రేపారు. 7 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 45 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన లారా.. 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 96 బంతుల్లో సెంచరీ సాధించింది. రాధ ఓవర్లో వరుస సిక్సర్లతో చెలరేగిన డెర్క్‌సెన్.. భారత్‌ను ఒత్తిడికి గురి చేసింది. దీప్తి శర్మ మాయాజాలంతో డెర్క్‌సెన్ సహా జాఫ్టా, ట్రయాన్‌లు పెవిలియన్‌కు చేరారు. సెంచరీ తర్వాత లారా సైతం వికెట్ కోల్పోవటంతో సఫారీ ఆశలు ఆవిరయ్యాయి. 45.3 ఓవర్లలో దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌటైంది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో మాయ చేయగా.. షెఫాలీ వర్మ (2/36) కీలక వికెట్లతో ఆకట్టుకుంది.

### స్కోరు వివరాలు

**భారత్ ఇన్నింగ్స్ :** స్మృతీ మంధాన (సి) జఫ్టా (బి) ట్రయాన్ 45, షెఫాలీ వర్మ (సి) లుస్ (బి) ఖకా 87, జెమీమా రొడ్రిగ్స్ (సి) వొల్వార్ట్ (బి) ఖకా 24, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి) మలబా 20, దీప్తి శర్మ (రనౌట్) 58, ఆమన్‌జోత్ కౌర్ (సి,బి) డిక్లర్క్ 12, రిచా ఘోష్ (సి) డెర్క్‌సెన్ (బి) ఖకా 34, రాధ నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు : 15, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298.

వికెట్ల పతనం : 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298.

బౌలింగ్ : మారిజానె కాప్ 10-1-59-0, అయబోంగ ఖకా 9-0-58-3, మలబా 10-0-47-1, నదినె డిక్లర్క్ 9-0-52-1, సునె లుస్ 5-0-34-0, చోలె ట్రయాన్ 7-0-46-1.

**దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ :** లారా వోల్వార్ట్ (బి) ఆమన్‌జోత్ (బి) దీప్తి 101, టజ్మిన్ బ్రిట్స్ (రనౌట్) 23, బాచ్ (ఎల్బీ) శ్రీచరణి 0, సునె లుస్ (సి,బి) షెఫాలీ వర్మ 25, మరిజానె కాప్ (సి) ఘోష్ (బి) షెఫాలీ వర్మ 4, సినాలో జాఫ్టా (సి) రాధ (బి) దీప్తి 16, అనెరి డెర్క్‌సెన్ (బి) దీప్తి 35, ట్రయాన్ (ఎల్బీ) దీప్తి 9, నదినె (సి) హర్మన్‌ప్రీత్ (బి) దీప్తి 18, ఖకా (రనౌట్) 1, మలబా నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 14, మొత్తం : (45.3 ఓవర్లలో ఆలౌట్) 246.

**వికెట్ల పతనం :** 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246.

**బౌలింగ్ :** రేణుక సింగ్ 8-0-28-0, క్రాంతి గౌడ్ 3-0-16-0, ఆమన్‌జోత్ కౌర్ 4-0-34-0, దీప్తి శర్మ 9.3-0-39-5, శ్రీ చరణి 9-0-48-1, రాధ యాదవ్ 5-0-45-0, షెఫాలీ వర్మ 7-0-36-2.

## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

(మొదటి పేజి తరువాయి)

ఈ పర్యటనలో భాగంగా ఆయన పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావం తెలిపేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పెడన, మచిలీపట్నంలో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.

జగన్ పర్యటన వివరాలను మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు కుదేలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమా వంటి కీలక పథకాలను రద్దు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.

ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించే విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికిందని వారు దుయ్యబట్టారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో 16 సార్లు అల్పపీడనాలు, తుపానులు సంభవించినా రైతులకు సరైన సహాయం అందలేదని పేర్కొన్నారు. సుమారు రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), ఈ-క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శలు గుప్పించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మొంథా తుపాను రైతుల నడ్డి విరిచిందని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ గానీ, కార్యాచరణ గానీ లేకపోవడంతో రైతులకు భరోసా కల్పించేందుకే జగన్ ఈ పర్యటన చేపడుతున్నారని పేర్ని నాని, తలశిల రఘురాం వివరించారు. రైతుల పక్షాన నిలబడి, వారి గళాన్ని బలంగా వినిపించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తక్షణ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

**(మొదటి పేజి తరువాయి)** నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, **సీఎంఎస్-03 -** 03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్ -ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి

రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు



భావిస్తున్నారు. ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

(మొదటి పేజి తరువాయి)

హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

**పేదల పైనే హైడ్రా ప్రతాపం..** ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

తొలుత ఆయన అనుచరుడైన రామును విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, హైడ్రామా నడుమ జోగి రమేశ్‌ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూనే జోగి రమేశ్ పోలీసు వాహనంలోకి ఎక్కారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు విచారణలో వెల్లడించినట్టు సమాచారం. ఈ వాంగ్మూలాన్ని కీలక ఆధారంగా తీసుకుని సిట్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు. అయితే, ఈ ఆరోపణలను జోగి

# కీర్తిశేషులు కింజరపు ఎర్రంనాయుడు 13 వ వర్ధంతి

**ప్రజావాణి ప్రతినిధి రంపచోడవరం నవంబర్ 2 :**ఆదివారం పోరంకి బోడే ప్రసాద్ పార్టీకార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ కేంద్రమంత్రివర్యులు, కీర్తిశేషులు కింజరపు ఎర్రంనాయుడు 13 వ.వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎర్రం నాయుడు చిత్రపటానికి రాష్ట్ర బీసీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగీపు రంగారావు లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మరియు పితా గోపీచంద్ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తర్వాత తెలుగుదేశం పార్టీలో చెప్పుకోదగ్గ ప్రముఖ నాయకుడిగా ఎర్రం నాయుడు గారు ఉన్నత శిఖరాలకు ఎదిగారని, పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, పోలిట్ బ్యూరో సభ్యునిగా రాష్ట్రానికి విశేష సేవలు అందించిన కీర్తిశేషులు ఎర్రం నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని అన్నారు.ఎర్రం నాయుడు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని, పార్టీకి ఎక్కడ ఇబ్బందులు కలిగిన, ఏ సమస్య ఎదురైనా ఎర్రం



నాయుడు అక్కడ ఉండి పరిష్కరించే వారని కొనియాడారు.ఎర్రం నాయుడు గారు పార్టీలో ట్రబుల్ షూటర్ గా వ్యవహరించే వారని, బీసీల అభ్యున్నతికి కోసం ఎర్రం నాయుడు చేసిన సేవలు మరువ రానివని స్మరించారు. ఎర్రం నాయుడు పార్టీకి చేసిన సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులర్పిస్తున్నామన్నారు.పార్టీ శ్రేణులు ఎర్రం నాయుడు అడుగుజాడల్లో పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం బోర్డ్ మేబర్ వెలగపూడి శంకర్ బాబు పెనమలూరు మండల



పార్టీ అధ్యక్షులు కోయ ఆనందప్రసాద్ సీనియర్ నాయకులు మార్పుడి ధన కోటేశ్వరరావు సంగెపు రంగారావు, వీరంకి కుటుంబరావు,, కొనతం సుబ్రహ్మణ్యం, జన్ను నాగరాజు, , షేక్ సలీం, , ఆకునూరు సుబ్బారావు షేక్ సలీం కొనతం సుబ్రమణ్యం ఇంటూరి నాగేశ్వరరావు గట్టు సాంబశివరావు షేక్ ఇమామ్ గట్టు వాణి తాడిశెట్టి ప్రసాద్, సింగం సుబ్రహ్మణ్యం బోర్ర వెంకట్ జొన్న నాగరాజు బడుగు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండలం టేకుల బోరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సన్మాన కార్యక్రమం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం నవంబర్ 2:**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం టేకుల బోరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కొత్తగా మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎడవల్లి భాస్కరరావు ని చింతూరు కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు జెకె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావుని జమాల్ ఖన్ సాల్వతో సన్మానించి స్వీట్లు తినిపించడం జరిగింది అలాగే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జెకె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ నీ కూనవరం మండల కమిటీ సాల్వ్ తో కప్పి సన్మానించడం స్వీట్లు తినిపించడం జరిగింది ఎడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఒక అడవిదేవుడు ఆయుర్వేద వైద్యులు ప్రజలకు సేవ చేస్తూ ఎక్కడ ఆపదు ఉన్న నేనున్నాను అంటూ ముందుకు వస్తూ అన్ని సేవ సహకారాలు అందిస్తూ ఈయన వైద్యం మండలాలు కాకుండా జిల్లాలో కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రజలు కు వైద్యం చేస్తున్న మన అడవిదేవుడి దగ్గరికి వస్తున్నారు జమాల్ ఖాన్ సేవ మరవలేమని అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో జమాల్ ఖాన్ సేవ సహకారాలు అందించాలని మన ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి భాస్కర్ మనకు అన్ని వేళల అందుబాటులో ఉండి మనకు అన్ని సేవ సహకారలు అందిస్తారని కూనవరం మండలంలో అని పంచాయతీల్లో గెలుస్తామని మాట్లా







డటం జరిగింది జమాల్ ఖాన్ మాట్లాడుతూ మీకు నేను ఎల్లప్పుడూ సేవ చేస్తాను అందుబాటులో ఉంటాను మీరు ఎప్పుడు పిలిచినా వస్తాను మీ అందరికీ అందుబాటులో ఉంటాను రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మీకు అన్ని సేవ సహకారాలు చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు కూనవరం మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వర రావు మండల కోశాధికారి ట్రెజరర్ సోమక సత్యనారాయణ అరకు పార్లమెంటు మైనార్టీ కార్యవర్గ సభ్యులు ఎస్కే రసూల్ అరుకు పార్లమెంటు ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యులు మడకం చిన్ని మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చందు కూనవరం గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్ రవి కూనవరం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారపాక శ్రీను గ్రామకమిటీ అధ్యక్షులు బట్టు భాస్కరరావు బూతు ఇన్చార్జి ఎడ్ల రాంబాబు పయం రాజులు ఎడ్ల వెంకటేశ్వర్లు బండారు శివయ్య గ్యాస్ శీను సూపి నాచుపల్లి వెంకటేశ్వర్లు మెకానిక్ వెంకన్న పుట్టి ముత్యంమండసూరిబాబుఈ కార్యక్రమం లో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# చిలుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నష్టపోయిన వరి పంట పొలాలు పరిశీలన

**చిలుకూరు నవంబర్02(మన ప్రజావాణి):**మెంథా తుఫాన్ తాకిడికి నష్టపోయిన పంట పొలాలను మండల కమిటీ పరిశీలించింది. మండలంలో చాలా పొలాలు తుఫాన్ తాకిడికి భారీగా నష్టపోయినాయి ఈ సందర్భంగా నష్టపోయిన పొలాల గురించి మండల పార్టీ అధ్యక్షుడు అక్కనపల్లి జానకి రామాచారి మాట్లాడుతూ అకాల వర్షాలు,తుఫాను వల్ల అనేక పంటలు నేలమట్ట అయినాయి. రైతులు పడ్డకష్టం వరద బీభత్యాలు వల్ల పూర్తిస్థాయిలో రైతులు నష్టపోయారు ఎన్నో ఆశలతోటి అప్పులు వడ్డీలకు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేస్తున్నటువంటి చాలామంది రైతులు ఈరోజు ఆవేదనతో ఉన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడం ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని వేయకపోవడం రైతు యెడల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు మంచిగా ఉంటేనే దేశం బాగుంటుంది రైతు సుభిక్షంగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా క్షంగా ఉంటుంది అందుకే వ్యవసాయాన్ని పండుగ చేయాలని నాటి కేసీఆర్ కలలను ఈరోజు వ్యవసాయం పండుగ కాదు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందక వ్యవసాయం దండగయిపోయి రైతు అప్పుల ఊబిలో చిక్కుకొని ఏం చేయాలో



దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఈ ప్రభుత్వానికి ఎలక్షన్ల మీద ఉన్న మోజు,పదవుల పంపకాల మోజు, అవినీతి మీద ఉన్న మోజు రైతు మీద లేకపోవడ చాలా దురదృష్టకరము కనీసం ప్రభుత్వం నుంచి ఒక్క ప్రజాప్రతినిధి గాని వచ్చి పరిశీలించిన దాకలాలు లేవు కనీసం స్థానికంగా ఉన్నటువంటి నాయకులు కూడా పర్యటించి పరిశీలించలేదు స్థానికంగా ఉన్నటువంటి మంత్రి గానీ ఎమ్మెల్యే గాని నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం ద్వారా వారికి ఎకరాకు 40 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇప్పించగలరని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి పూర్తిస్థాయిమద్దతు ధర ప్రకటించాలి పూర్తిగా నష్టపోయిన పేద రైతులకు పంట నష్ట రుణాలు ఇవ్వాలి అలాగే రేపు అసెంబ్లీలో పంటలకు ప్రభుత్వ ఎరువులు విత్తనాలు సబ్సిడీ ముందస్తుగానే పంపిణీ చేయాలని కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాల డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి అంబాల రాంబాబు మాజీ జడ్పీటిసి బట్టు శివాజీ, మాజీ జడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియా,కుర్ర అచ్చయ్య,తాళ్లూరి శ్రీనివాస్,చిలుకూరు సహకార సంఘం చైర్మన్ అలసగాని జనార్ధన్,బెల్లంకొండ నాగయ్య,షేక్ పాషా,అమరగాని లింగరాజు,మాదారపు శీను,గుంజా వెంకన్న,లింగయ్య,తమ్మిశెట్టి అశోక్,నరసయ్య, మాదాసు రాజు,సిద్దల పిచ్చయ్య,బెల్లంకొండ వేలాద్రి తదితర మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం మణుగూరు బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పై దాడి

- **దాడిపై తీవ్రంగా ఖండించిన లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ లావుడ్య పూర్ణ.**

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 02):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ, ప్రజా అవసరాలను అనుగుణంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలసీ మీద పోరాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు సందర్భంగా కక్ష కట్టి పార్టీ నాయకులు అందుబాటులో లేని సమయంలో ఇటువంటి ముక్కుమూడి దాడి చేయడం ప్రజాస్వామ్యమా అని లావుడ్య పూర్ణ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇటువంటి దాడికి పాల్పడం సిగ్గుమాలిన చర్య అనీ, అధికారం ఐదేళ్లకు ఒకసారి వస్తా ఉంటది, పోతా ఉంటది, అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి తప్ప ప్రతిపక్షాల మీద దాడులకు పాల్పడం సిగ్గుచేటనీ విమర్శించారు. ఈ ఘటన చూస్తే దయ్యాలుకు వేదాలు పట్టినట్టుంది ఈ స్కాంగ్రేస్ పార్టీకి, దాడులకు ప్రాణాలిక రచించిన వినుపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వరరావుకి, దాడిలకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు వెంటనే అరెస్టుచేసి తమ నైతికతా విలువలను కాపాడుకోవాలని పోలీసు సోదరులకు పిలుపునిచ్చిన లావుడ్య పూర్ణ. బిఆర్ఎస్ కార్యాలయంపై పక్కా ప్రాణాలికతో, ప్రభుత్వ అండదండతోనే దాడి జరిగింది, శాంతిభద్రతల అరాకచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుంది, పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో



బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం 24 గంటల పాటు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసేది. కానీ ఇప్పుడు ప్రజా సంక్షేమాన్ని పక్కదో పట్టించి, ప్రజలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్న, ఈ దొంగ ప్రభుత్వం నుండి ప్రజలను రక్షించే వారిపై ముక్కుమూడిగా దాడి చేస్తూ ఇందిరమ్మ రాజ్యం అంటూ రౌడీ రాజ్యాన్ని అవలంబిస్తుందని లావుడ్య పూర్ణ గజమెత్తారు. ఈ దాడికి మొన్న పాలేరులో సిపిఎం నేత హత్యకు గురికావడం, ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ మణుగూరు కార్యాలయంపై దాడికి సాక్ష్యం అని విమర్శించారు. ముగ్గురు మంత్రులై ఉండి ప్రశాంతంగా ఉన్నా ఉమ్మడి జిల్లాలో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులను ప్రోత్సహించడం నయవంచా ఈ స్కాంగ్రేస్ పార్టీకి ఆనవాయితీగా వస్తు, సెటిల్మెంట్లు, దందాలు తప్ప మరేమీ లేదని విమర్శించారు. మీ దాడులకు ప్రతిదాడిగా రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే తీర్పునిస్తారని విమర్శించారు. ముమ్మాటికీ దాడికి ప్రభుత్వమే కారణమని, ఇప్పటికైనా ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేసి ప్రజలతో శభాష్ చంపించుకోవాలని, విత్తనాలు ఎరువులు సక్రమంగా తరపర చేయక రైతన్నలు నడ్డి విరిచి ఉసురు పోసుకున్నధీ సిగ్గు రాలేదా అని హితువు పలికారు. లేనియెడల రానున్న ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని ఓటు అనే ఆయుధంతో చీల్చి చెండాడుతారని విమర్శించారు.


# పెద్ద ఎక్లరా నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళ్లిన స్వాములు..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 02:**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామ నుంచి శబరిమలకు ఆదివారం రోజున అయ్యప్ప స్వాములు పాదయాత్రగా తరలి వెళ్లారు. మాదాప్ప గురుస్వామి సోమావార్ నాగ్ నాథ్,సునీల్, జలందర్,సంతోష్ (దెగ్లూర్ )స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు.



అంతకు ముందు హనుమాన్ మందిరం వద్ద గ్రామస్థులు పాదయాత్ర స్వాముల పూజలు చేశారు. 45 రోజుల పాటు 1600 కిలో మీటర్లు పాదయాత్ర చేపడుతున్నట్లు వారు తెలిపారు.అయ్యప్ప స్వాములకు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సోమావార్ మహేష్ అశోక్ అప్ప భాళి పటేల్ అయ్యప్ప స్వాములను కలసి క్షేమంగా వెళ్లిరావాలని కోరుకున్నారు.

# గోవింద గిరిపై కార్తీకపౌర్ణమి దీపోత్సవం



**ప్రజావాణి ప్రతినిధి రంపచోడవరం నవంబర్ 2 :**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం రూరల్ ఐ. పోలవరం. స్థానిక గోవింద గిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ది.05/11/2025 బుధవారం సాయంత్రం 6: 30గంటలకు కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో దీపోత్సవం జరుపబడుతుంది కావున యావన్మంది భక్తజనులు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ప్రార్థిస్తూ.భక్తులు ఈ దీపోత్సవంలో దీపాలు వెలిగించుటకు తమ శక్తి కొలది వత్తులు, నువ్వుల నూనె మాత్రమే తీసుకురావలసిందిగా తెలియజేస్తున్నామని ఆలయ అధికారులు రూపు సాయి, ఢిల్లీ ప్రసాద్ ప్రకటించగా ఆలయ అర్చక స్వాములు ఈదీపోత్సవంలో చమురు నువ్వుల నూనె మాత్రమే వినియోగించాలని తెలియజేశారు.నల్లమిల్లి వేంకటరామారెడ్డి కో–ఆర్డినేటర్ తి తి.దే. గోవిందగిరి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధం

**ప్రజావాణి రామగుండం నవంబర్ 03:**అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్ పై చర్యలు కమీషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు సాధారణ పౌరులు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రామగుండం, మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు



# బేగంపేటలో బాలింతకు పురుడు పోసిన108 సిబ్బంది



**రామగిరి నవంబర్ 02,మన ప్రజావాణి :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బాలింత గోవిందుల మౌనికకు పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించారు.హుటా హుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి, వారి ఇంట్లోనే డెలివరీ నిర్వహించారు.అ ఆడపడుచు పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది.ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి, బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి లోని మాత శిశు ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని,సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# షాబాద్ లో పట్టుబడ్డ పేకాట పాపారాయుల్లు

- **ముగ్గురికి నోటీసులు,పరారీలో ముగ్గురు**
- **నగదు,సెల్ ఫోన్ సీజ్**

**షాబాద్// నవంబర్ 2( మన ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామ సరిహద్దులు శనివారం సాయంత్రం పోలీసులు పక్కా సమాచారం తో ఎస్ ఐ రమేష్,ఏ ఎస్ ఐ రామ్ లాల్, ఎస్ ఓ టీ పోలీసుల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై దాడులు చేశారు. సి ఐ కాంత రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పక్కా సమాచారం తో పేకాట స్థావరంపై దాడులు చేయగా కుమ్మరిగూడ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పి క్రిష్ణ,పి కుమార్,శేఖర్ పేకాట స్థావరం వద్ద పట్టుపడ్డారు, ముగ్గురు పారిపోయారని తెలిపారు. విరి వద్ద 13,600 రూపాయలు, సెల్ ఫోన్లు సీజ్ చేశారని తెలిపారు.





## ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ దంపతులపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలు

- కోదాడ టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా



**కోదాడ నవంబర్ 02(మన ప్రజావాణి):** మసక బారిన తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ దంపతులపై మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలుచేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానీ కోదాడ టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా ఒక ప్రకటనలో అన్నారు.ప్రతి నిరుద్యోగి స్వప్నం ఉద్యోగం సంపాదించడమేనని అన్ని అర్హతలు ఉండి కూడా హైదరాబాదు నగరంలో ఉద్యోగం దొరుకుతుం దన్న ఆశ లేదు ఇటువంటి పరిస్థితుల్లో పట్టణాలు గ్రామీణ ప్రాంత యువత ముంగిటికే హైదరా బాదులోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగమేళా లు నిర్వహిస్తూ దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సారథ్యంలో డీట్,సింగరేణి కాలరీస్ లిమిటెడ్ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబు మేళ కార్యక్రమానికి సుమారు 25 వేల మంది యువత పాల్గొన్నారు.వీరిలో అర్హతలు ఉన్నవారికి అప్పటికప్పుడే అపాయింట్మెంట్ లెటర్లు ఇచ్చి నిరుద్యోగ యువతకు మార్గదర్శకుడు అయినాడు.అటువంటి ఉత్తమ దంపతులను విమర్శించే హక్కు మీకు లేదని అభివృద్ధి విషయంలో కోదాడ నియోజక వర్గంలో ఏ మారుమూల గ్రామానీ వెళ్ళిన ఉత్తమ్ దంపతులు చేసిన అభివృద్ధి కనబడుతుందని అన్నారు.కృష్ణాజిల్లాలో 811 టిఎం సిల్లో మెజారిటీ వాటాసాధించడం కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించాలని అన్నారు.

## విద్యార్థినికి ల్యాప్ టాప్ వివతరణ

- పల్లఖండం చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులు సీపీస్ స్కూల్ స్నేహితుల ఆర్థిక సహాయంతో...





**మధిర: మన ప్రజావాణి నవంబర్ 2:** మధిర పట్టణంలో టైలరింగ్ 45 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రామిశెట్టి శ్యాంసుందర్ కూతురు రామిశెట్టి సాయి పల్లవికా ఇంజనీరింగ్ రెండు సంవత్సరం సి ఎస్ సి ఖమ్మం ప్రియదర్శిని కాలేజీలో చదువుతున్నది. అయితే ఆమె ఉన్నత చదువు కోసం ల్యాప్ టాప్ అవసరం ఉండడంతో డబ్బులు లేకపోవడం దాతల కోసం ఎదురు చూస్తుండగా, పల్లఖండం చంద్రశేఖర రావు కుమారుడు కోడలు, మనవడు, మనవరాలు హైదరాబాద్ నివాసులు పల్లఖండం సందీప్ కుమార్, స్రవంతి, సాన్విక, శ్రీకర్ అదేవిధంగా మధిర సిపిఎస్ స్కూల్ 1984 సంవత్సర 10వ తరగతి విద్యార్థులు,మధిర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ 1992 సంవత్సర స్నేహితులు ఆర్థిక సహాయం తో ఆదివారం మధిర పట్టణంలోని పల్లఖండం చంద్రశేఖర రావు కుటుంబ సభ్యులు స్నేహితులు సమక్షంలో లాప్టాప్ ను విద్యార్థినికి అందజేశారు.పల్లఖండం చంద్రశేఖర్ రావు,అద్దంకి విప్లవకుమార్ లు మాట్లాడుతూ.. అధిక సాయం చేయడం ముఖ్య విషయమే అయినప్పటికీ ఆర్థిక సాయం అవసరమైన వ్యక్తికి సహాయం చేయడం ఇంకా గొప్ప విషయమని తెలిపారు. సాహయం పొందిన విద్యార్థిని గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకుని పలువురికి ఆర్థిక సాయం చేయాలని విద్యార్థిని కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లఖండం చంద్రశేఖర్ రావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కొల్లా శ్రీనివాసరావు,చిన్నం శ్రీనివాస్, నాగేశ్వరరావు, లాయర్ గోపాల్, కొనతం వెంకటేశ్వరరావు, చారి, నరసింహమూర్తి, పాడిబండ్ల శ్రీనివాసరావు,అద్దంకి విప్లవ కుమార్ స్నేహితులు గొడ్డు శీను, ప్రేమ్ చాంద్ పల్లపోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లో రేషన్ బియ్యం, చేతి సంచులు పంపిణీ




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 02:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణంలో బియ్యంతో పాటు, చేతి సంచులను డీలర్ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం రేషన్ డీలర్ శంకర్ మాట్లాడుతూ....సన్న బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేతి సంచులు/ ఇందిరమ్మ బస్తాలు సైతం అందజేస్తున్నట్లు తెలిపారు.రేషన్ దుకాణానికి చేతి సంచులు వచ్చాయని తెలిపారు. ప్రతి రేషన్ కార్డు దారునికి సరిపోయే చేతి సంచులు వచ్చాయని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ యువజన నాయకులు సురేష్ మాట్లాడుతూ.... ఆ సంచులపై మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యంత్రి బట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ముద్రించి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు. రేషన్ డీలర్ శంకర్, వాగ్మారే యువజన నాయకులు సురేష్, నాగుగొండ, సుధాకర్, బీర్గొండ, కరీం, అశోక్ ,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కోసం పోరుబాట.

- డిసెంబర్ 15వ తేదీన రంపచోడవరంలో బహిరంగ సభ.



**ప్రజావాణి ప్రతినిధి దేవీపట్నం నవంబర్ 2 :** గంగవరం మండల కేంద్రంలో ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మడి మురళి దొర ఆధ్వర్యంలో 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం,ఆదివాసి హక్కులు చట్టాలు మరియు 100% ఉద్యోగాలు సాధన కోసం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో అన్ని ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలనే ఆదివాసీల డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోలేదు.1/70 చట్టం,పెసా చట్టం,అటవీ హక్కుల చట్టం,2013 పోలవరం భూసేకరణ చట్టాలు ఇప్పటికీ పటిష్టంగా అమలు కాకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో అన్ని శాఖల్లో ఉద్యోగాలు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివాసి హక్కులు,చట్టాలు డిమాండ్లను,ఆదివాసి నిరుద్యోగుల డిమాండ్లను డిసెంబర్ 15వ తేదీలోగా సమస్యలు పరిష్కరించాలని పత్రిక ముఖంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. రంపచోడవరం డివిజన్లో ప్రభుత్వం అక్రమంగా భూములు కొనుగోలు చేసే పక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిన పక్షంలో ప్రజా క్షేత్రంలో ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన పోరు బాటలో తేల్చుకుంటామని తెలియజేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో మద్దేటి అంజిరెడ్డి,కత్రం దాసు కోయ,వెదుళ్ళ లచ్చిరెడ్డి,తెల్లం శేఖర్,తాము సూరిబాబు,వంతు బాలకృష్ణ,పండా కృష్ణ మూర్తి దొర,కుంజం తమన్న దొర, మడిగుంట వెంకటేశ్వరావు,గుమ్మడి లోవ ప్రసాద్,చవలం శశి ప్రీతం,ఈక సుధా కిరణ్,ఏ.ఐ. కె.ఎం.ఎస్ ఉపాధ్యక్షులు ఐ.రమణ,బి.అశోక్ కుమార్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బిజెపి నాయకుల నిరసన

**పెద్దపల్లి నవంబర్02,మన ప్రజావాణి :** పెద్దపల్లి జిల్లాలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు,దుగ్యాల ప్రదీప కుమార్ సూచన మేరకు పెద్దపల్లి పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో దహనం చేయడం జరిగినది. బిజెపి పట్టణ అధ్యక్షుడు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాకిస్తానోడు ముడ్డి మీద తంతే పాకిస్తాన్ పై బాంబులు వేయరు గాని జూబ్లీహిల్స్ లో బాంబులు వేస్తారట అని మాడ్లడం చూస్తే ,ఒక వర్గం ఓట్ల కోసం మరియు ఆ వర్గాన్ని సంతృప్తి పరచడానికి దిగజారి మాట్లాడుతున్నారు.ఒక వర్గాన్ని సంతృప్తి పరచడానికి ఆ వర్గం ముందు భారతదేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడడం సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుచేటు అన్నారు.ఒక వర్గం ముఖ్యం కాదు ఈ దేశ ఔన్నత్యం గౌరవం ముఖ్యమని తెలుసుకొవలని సీఎంకి హితవు చేస్తున్నామన్నారు. పాకిస్తాన్ పహాల్గం పై దాడి చేస్తే దానికి బదులుగా మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ సింధు పేరుతో పాకిస్తాన్ ను కకాలవికలం చేసి ప్రపంచమే నివ్వరపోయేలా కోల్కాలేని దెబ్బతీయడం జరిగింది.కాని సీఎం రేవంత్ రెడ్డి కల్లు తాగిన కోతి లెక్క ,పిచ్చితో మదమెక్కి బిజెపి పైన మోడీ పైన అసభ్యకర వ్యాఖ్యలు చేయడం రేవంత్ రెడ్డి దిగజారుడు విధానానికి నిదర్శనం అన్నారు.అదే వర్గాన్ని సంతృప్తి పరచడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం,అలాగే



ముఖ్యమంత్రి కాంగ్రెస్ కు ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు అవుతాయంటూ ఓటర్లను బెదిరించడం,ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు.వెంటనే బిజెపిపై చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు,పోల్సని సంపత్ రావు,జిల్లా కార్యదర్శి దాడి సంతోష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్,వొల్లే తిరుపతి, రాజాం మహంత కృష్ణ,పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్,పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి కుమార్,సబ్బు మల్లయ్య, కోశాధికారి గాధని సతీష్, కార్యదర్శులు పోగుల రాజు శిలారపు మహేష్,ముంజ రాజేంద్రప్రసాద్,బీజేవైఎం నాయకులు ఉప్పు





కిరణ్ ఎర్రోల్లా శ్రీకాంత్,పడాల శ్రీనివాస్,బొడ్డుపల్లి సంపత్, మధుకర్ అంజి,సదానందం హరీష్,సదయ్య,దినేష్ ఆకాష్ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

- మధిర మెయిన్ ప్రెస్ క్లబ్
- మధిర చరిత్రపై డాక్టర్ గా ఓ ప్రత్యేక రాజకీయ ప్రస్థానం..
- సుమారు 40 సంవత్సరాలు రాజకీయ జీవితంద ప్రజాసేవ కి కాంకితం..
- నిడారంబరుడు...
- ఆత్మీయులు... అందరివాడు.. ఆపద్బాంధవుడు...
- డాక్టర్ వాసిరెడ్డి రామనాథం
- మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు GV అరుణ్
- మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర :మన ప్రజావాణి నవంబర్ 2 :** మధిర గడ్డపై.. మధిర చరిత్రలో ఆయనది ఒక చరిత్ర మధిర ప్రాంత ప్రజలు గొప్పగా పిలుచుకునే పేరు డాక్టర్ లి ఆయనే మన ఆపద్బాంధవుడు అందరివాడు ఆత్మీయులు ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దర్శనికులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. సుమారు 1987





నుండి వారు రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మధిర పట్టణంలో ప్రజా వైద్యశాల పేరుతో ప్రజలకు సేవ చేసేందుకు ఓ ఆస్పటల్ ఏర్పాటు చేసి ఆ రోజుల్లో ప్రాణదాతగా పేరుగాయించి ఇటు రాజకీయంలోనూ అటు ప్రజాసేవలోనూ వారి జీవిత ప్రస్థానాన్ని సాగిస్తూ మధిర గ్రామ సర్పంచ్ గా..మార్కెట్ కమిటీ చైర్మన్గా.. విజయవాడ కనకదుర్గ పాలకమండలి సభ్యులుగా.. టిడిపి రాష్ట్ర నాయకులుగా.. సుమారు 40 సంవత్సరాలు పాటు ప్రజా జీవితంలో అలుపెరగని నాయకుడిగా వారి వయసును కూడా లెక్కచేయకుండా వర్ధిల్లుతున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం 85 పుట్టినరోజు సందర్భంగా ఈరోజు టిడిపి కార్యాలయంలో ఘనంగా మధిర నియోజకవర్గ కార్యకర్తల, నాయకుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిమధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు జివి, అరుణ్ పాల్గొని డాక్టర్ వాసిరెడ్డి రామనాథమ్ కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చ అందజేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ నా మీద ప్రేమతో ప్రత్యేకంగా వచ్చి నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అరుణ్ కుమార్ కి స్వీటు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ కార్యవర్గ సభ్యులు వేల్పుల పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లెలో భారీ వర్షానికి తెగిపోయిన కట్టుకాలువ..

- వరద ప్రవాహానికి 25ఎకరాల్లో కొట్టుకుపోయిన వరి పంట..
- కట్టతెగడంతో పొలంలో ఇసుక మేటలు..
- అధికారులు సర్వే చేసి పరిహారం చేయాలని రైతుల విజ్ఞప్తి..
- కూలిపోయిన మూడు వ్యవసాయ బావులు..

**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో గాగిరెడ్డిపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షం రైతులకు కన్నీరు మిగిల్చింది.గాగిరెడ్డిపల్లె సంగోజిపేట చెరువు మత్తడి ప్రవాహం ఊహించని విధంగా పెరగడంతో చెరువు కింద ఉన్న వరద ఉధృతికి కట్టు కాలువ మొత్తం తెగిపోయింది.ఒక్కసారిగా వరద ప్రవాహం పెరగడం మూలంగా 25ఎకరాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుదగొని మధుసూదన్,బత్తిని రాజయ్య,మల్యాల శ్రీనివాస్ కు చెందిన వ్యవసాయ బావులు సైతం ఈ వరద




ప్రవాహానికి కూలిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సుదగొని వీరస్వామి,మెరుగు వెంకటేశం,సుధగోని మధుసూదన్, మెరుగు అంజయ్య,మల్యాల శ్రీనివాస్,మల్యాల బిక్షపతి,బత్తిని స్వామి,గుడికందుల శ్రీనివాస్, మెరుగు సాంబయ్య,బత్తిని పరుశు రాములు లకు చెందిన దాదాపు 25ఎకరాల్లో పంట వరదకొట్టుడుకు పూర్తిగా కొట్టుకపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలు కురిసి 5రోజులు గడిచిన అధికారులు ఎవరు తమను పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు.వరదకొట్టుడుకు విద్యుత్ వైర్లు



తెగిపోయినట్లు కూడా రైతులు పేర్కొన్నారు.ప్రభుత్వం నష్టపరిహారంతోపాటు పొలంలోకి వచ్చిన ఇసుక మేటలను తొలగించేందుకు,కుడిపోయిన బావుల్లో పూటిక మట్టి తీసేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గతంలో ఇలాగే గొలుసుకట్టు కాలువ తెగిపోవడంతో లక్ష యాభై వేల రూపాయలు అప్పు చేసి మరి పోయించడం జరిగిందని రైతులు తెలిపారు.నష్టపోయిన తమ పంట చేన్లను అధికారులు పరిశీలించి పరిహారం అందజేయాలని రైతులు దీనంగా వేడుకుంటున్నారు.

## ఈనెల 15న కాకినాడలో జరుగు అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి..

- ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** నవంబరు 15న కాకినాడ యు.టి.ఎఫ్ భవనంలో జరుగు విప్లవ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు పిలుపునిచ్చారు. ఆదివారం అచ్యుతాపురం రైల్వే గేట్, ఏఐఎఫ్టియు జెండా పోల్ వద్ద శ్రీ పైళ్ళమ్మ తల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు రాయుడు గోవిందు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు లు హాజరయ్యారు. అనంతరం కార్మికుల సమక్షంలో "విప్లవ అమరవీరుల సంస్మరణ సభ "కరపత్రాలను రాజబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అనేకమంది వీరులు అసువులు బాసారని, వారి త్యాగం ఎనలేనిదని కొనియాడారు. గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ స్రవంతి నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రంగవల్లి అక్క, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వంటి అనేకమంది విప్లవకార్లు నవంబర్ మాసంలోనే అసువులు బాసరని, అందు చేత ప్రతి సంవత్సరం నవంబర్ మాసం అంతా అమరుల ను స్మరించుకుని సభలు సమావేశాలు జరుగుతున్న క్రమంలో 2005 నవంబర్ మాసం అంతా విప్లవ అమర వీరులను స్మరించుకుంటూ సభలు, సమావేశాలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అఖిల



భారత కార్మిక సంఘాల సమాఖ్య ఏఐటియు పిడిఎస్యు ( వి), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయని. ఆ పిలుపులో భాగంగా ఈ నవంబర్ మాసం అంతా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభలు జరుగుతాయని, నవంబర్ 11న జగ్గంపేట లోనూ, నవంబర్ 15న కాకినాడ సిటీలో ను, నవంబరు 22న రంపచోడవరం లోనూ, నవంబర్ 25న రాజమండ్రిలో నూ సభలు జరుగుతాయని, గ్రామ గ్రామాన ప్రచార, ప్రదర్శన కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. నేటి పాలకవర్గాల అనుసరిస్తున్న ప్రజా, కార్మిక ,రైతాంగ వ్యతిరేక విధానాలు, ఫాసిస్ట్ పాలనకు, నిర్బంధాలకు, అణిచివేతలకు వ్యతిరేకంగా ఈ అమరవీరుల సంస్మరణ సభలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు కష్టజీవులు, పీడిత వర్గ ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, బి ఓ సి సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అమరవీరుల ఆశయా సాధనకు ప్రజలు కులాల కి, మతాల కి,అతీతంగా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టు యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, ఏఐఎఫ్ టు యు జిల్లా నాయకులు తిరుమల శెట్టి వెంకటరమణ, ప్రభాకర్, కనిగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.వల్లూరి రాజబాబు,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ.

# చట్టాలు తెలుసు కోవాలి - హక్కులు సాధించుకోవాలి

● ఆదివాసీ సంక్షేమ పరిషత్ - ఏపీ



**ప్రజావాణి ప్రతినిధి దేవిపట్నం నవంబర్ 2 :**ప్రతి ఆదివాసీ, ఆదివాసీ చట్టాలు తెలుసుకుంటేనే హక్కులు పొందగలమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలియ జేసారు. ఆదివారం నాడు ఇందుకూరు -1 ఆర్ అండ్ ఆర్ కాలనీలో చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ. ఆదివాసీ ఓట్ల తో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఆదివాసీ చట్టాలు విస్మరించి నాన్ ట్రైబల్స్ కి తొత్తు లు గా ఉంటున్నారు తప్ప నీరుగారి పోతున్న చట్టాలు అమలకు కృషి చేయడం లేదని. ఆదివాసీలు కూడా ఆదమరిచి ఉంటే భవిష్యత్తులో ఉన్న హక్కులు కూడా దక్కవని కావున ప్రతి ఆదివాసీ చట్టాలు అమలుకై పోరాడాలి అని పిలుపు నిచ్చారు. పోలవరం ప్రాజెక్టు వలన నిర్వాసితులుగా మారిన ఆదివాసి కుటుంబాల జీవితాలు చిన్నభిన్నం అయ్యాయి అని అన్నారు. వలస నాన్ ట్రైబల్స్ అడ్డదారులు కోట్లు దండుకున్నారని, అన్ని హక్కులు కలిగిన ఆదివాసీలకు మాత్రం నేటికి సరైన పరిహారం భూమికి భూమి దక్కలేదని ఇదంతా కూడా ప్రభుత్వాల వైఫల్యమైనను ఆయన మండిపడ్డారు. 1/70 చట్టము అమలు విషయంలో ప్రభుత్వం, అధికారులు చిత్త శుద్ధి చూపడం లేదని, చట్టాలు అమలుకై సంక్షేమ పరిషత్ తో కలిసి రావాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, ఆదివాసీ నాయకులు యాలగడ్డ నాగేశ్వరావు. వీరభద్రం రెడ్డి, వెంకన్న రెడ్డి, నాగి రెడ్డి. ప్రజలు పాల్గొన్నారు. ఇట్లు కుంజా శ్రీను. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

# షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రాయికల్: నవంబర్ 02(ప్రజావాణి)** :లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఇటిక్యాల గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 180 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 42 మందిని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కెం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆదిరెడ్డి,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కనపర్తి శ్రీనివాస్, శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు లయన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చలకు మేము సిద్ధం...

- టైము..... ప్లేస్.... డిసైడ్ చేయండి...
- అవినీతికి కేరాఫ్ గా పని చేసింది మీరే.....
- దొంగే దొంగ అన్న చందంగా ఉంది మీ వ్యవహారం....
- మీ అవినీతి నీ తట్టు కో లేకే పద్మావతి ఉత్తమ్ ను గెలిపించారు..
- ల్యాండ్... సాండ్... లిక్కర్ వ్యాపారాల్లో అవినీతి మీది...
- ఉత్తం, పద్మావతి లను విమర్శించే అర్హత నీకు లేదు.....
- ఉత్తం పద్మావతి లా పాలనలో జనం స్వేచ్ఛగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు....
- వేలకోట్ల రూపాయల నిధులు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలకు మంజూరు అవుతుంది నీకు కనిపించడం లేదా.....
- మొన్ననే నీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి నొక్కింది బయటపడలేదా
- ఉత్తం పద్మావతి లను విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మి వేసినట్లే..
- విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి మాజీ ఎమ్మెల్యే బొల్లం ఆరోపణల పై ధ్వజమెత్తిన మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు... కాంగ్రెస్ నాయకులు..



**కోదాడ, నవంబర్ 02/ మన ప్రజావాణి:** నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లేనని నిజాయితీతో పరిపాలన చేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లను విమర్శించే స్థాయి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు ఆదివారం తన నివాసంలో మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. కోదాడ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు రోడ్లకు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ వైద్యశాల ఆర్టీసీ బస్టాండ్కు అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయటపడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రజలు ఉత్తం పద్మావతి పాలనలో ఎవరి పనులు వారు చేసుకుంటూ స్వేచ్ఛగా ఉన్నారన్నా రు. మీ పాలన టి విసిగిన జనం ఉత్తం పద్మావతిని భారీ మెజార్టీ తో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సమావేశంలో ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు,పారా వెంకటేశ్వర్లు,నెమ్మది దేవమని, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎండి ఖాజా మొయినిద్దీన్, రావెళ్ళ కృష్ణారావు వంటి పులి శ్రీనివాస్, మల్లు వెంకటరెడ్డి మల్లు నాగిరెడ్డి,వెంకటేశ్వరరావు మేకపోతుల సత్య నారాయణ, కందరపోయిన పెద్ద వేలాద్రి,బొలిశెట్టి రాము,చిత్తు లూరి భీమయ్య, మైలారం శెట్టి భాస్కర్ షేక్ ఇక్బాల్,లైటింగ్ ప్రసాద్ వెంకటేశ్వరరావు,అవిరేవెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తాం

● యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్





**కోరుట్ల,నవంబర్ 02(ప్రజా వాణి)** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి యాదవులలో రాజకీయ చైతన్యం తీసుకొస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు,కడ భూమయ్య యాదవ్,కోల కిషన్ యాదవ్,దానవేణి మల్లేష్ యాదవ్ మాధం మహేష్ యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం,సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం కట్లకుంట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 33 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో కట్లకుంట గ్రామ యాదవ సంఘ పెద్ద మనుషులు ముద్దం నర్సయ్య,సంఘ శేఖర్, నారకట్ల జగన్,మ్యాకల మల్లయ్య,దానవేణి మల్లేష్, దానవేణి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళ ఉద్యమం లో ప్రదాన పాత్ర పోషించిన వారిలో కామ్రేడ్ బొడ్డు అప్పారావు,సూర్యనారాయణలు ఉన్నారు..

- వారి త్యాగాలను నేటి తరానికి చెప్పేందుకే ఈ సంతాప సభ
- విప్లవ ఉద్యమములో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య కూడా ఇక్కడ భారీగా ఉంది ..
- ఉద్దాన ప్రాంత ప్రజల కోసం తాగు నీరు అలగే సాగునీటి కోసము ఉద్యమం జరిగినా పోరులో ముఖ్యలో వీరిద్దరూ
- తొమ్మిది రోజుల పాటు ఆమరణ దీక్ష లో పాల్గొన్న బొడ్డు అప్పారావు త్యాగము ఇప్పుడు వారికి తెలియడం మే సంతాప ఉద్దేశ్యము










**పలాస ప్రజావాణి ప్రతినిధి :**వెనుక బడిన ఉద్దానం ప్రాంతంలో అబివృద్ధి కోసము శ్రీకాకుళ నక్సల్స్ పోరులో ముందుండిన త్యాగ మూర్తులు బొడ్డు అప్పారావు అలాగే బచ్చల సూర్యనారాయణ లు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వారిద్దరి సంతాప సభ పలాస మండలము బొడ్డపాడులో జరిగింది.. బొడ్డపాడుగ్రామం పలాస మండలంలో ఉద్దాన ప్రాంత అభివృద్ధికి కృషిచేసిన కామ్రేడ్ బొడ్డు అప్పారావు, బచ్చల సూర్యనారాయణ ఇటీవల కాలంలో మరణించిన విషయం అందరికీ విధితమే. ఎనిమిది దశాబ్దాల స్నేహబంధం 1954 నుండి వీరి ఇరువురు నాటి కమ్యూనిస్టు పార్టీ కామ్రేడ్ తామాడ గణపతి, సుబ్బారావు పాణిగ్రాహి, పంచాది కృష్ణమూర్తి, ధర్మపురం గోవింద మాస్టర్ నేతృత్వంలో ఏర్పడిన బొడ్డపాడు యువజన సంఘంలో క్రియాశీలకంగా భాగస్వాములైనారు. ఒక బొడ్డపాడు గ్రామానికి పరిమితం కాకుండా యావత్తు ఉద్దాన ప్రాంతమంతా కమ్యూనిస్టు పార్టీ విస్తరిస్తున్న క్రమంలో తెగింపు సంఘములో కూడా భాగస్వామి అయినటువంటి కామ్రేడ్ బచ్చల సూర్యనారాయణ, బొడ్డు అప్పారావు గారిని మొత్తం గ్రామ ప్రజలంతా కూడా విప్లవ జోహార్లు అర్పించారు. బొడ్డపాడు యువజన సంఘంలో గ్రామానికి పరిమితం కాకుండా ఉద్దాన ప్రాంతంలో మంచినీటి సమస్య, విద్యాలయాలు నిర్మించాలని అలాగే ఉపాధ్యాయులు కావాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేపట్టారు. 1969 సిపిఐ ఎంఎల్ ఏర్పడినాక వీరి ఇరువురు శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న విప్లవకారులకు సహాయ సహకారా లు అందించారు. విప్లవోద్యమాన్ని సహకరించిన ఆనాటి ఉద్దాన ప్రాంత ప్రజలతో పాటుగా కేసులు జైలు జీవితాల్ని చిత్రహింసలని అనుభవించారు. ఆ నాడు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పార్టీ కృషి చేసినటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు ఉద్దాన ప్రాంత ప్రజల సహకారంతో బొడ్డపాడు గ్రామంలో నిర్మించిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కు ఉపాధ్యాయులు కావాలని, అలాగే బీసీ హాస్టల్ ను నిర్మించాలని కాశీబుగ్గలో ఆమరణ నిరాహార దీక్ష బొడ్డు అప్పారావు గారు చేపట్టారు. దాని ఫలంగా కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలాలు బొడ్డపాడు గ్రామ ప్రజలు చూశారు. నేడు సామ్రాజ్యవాద విష సంస్కృతిలో భాగంగా దేశంలో ఫాసిజం కొనసాగుతున్నది. బొడ్డపాడు గ్రామం విప్లవ కేంద్రం అని, ఈ గ్రామం కూడా ఫాసి జానికి అతీతం కాదని, గతాన్ని గుర్తు చేసుకుంటూ వర్తమానంలోకి అడుగు పెట్టాల్సిన సందర్భాన్ని తిరిగి ఈ బూర్జువ పార్టీల జెండాలను పాత్ర వేసి ఎర్రజెండాని సమునొత్తంగా నిలబెట్టాల్సిన బాధ్యత నేటి యువతరానికి ఉన్నదని గుర్తు చేశారు. నాడు మూఢనమ్మకాల కి వ్యతిరేకంగా పోరాటాలు జరిగిన ఈ నేలపై నేడు కూడా అటువంటి సంస్కృతి కొనసాగుతున్నదని ఈ సందర్భంగా దేశ భక్తులు విచారం వ్యక్తం చేశారు. నిన్ననే కాశీబుగ్గలో శ్రీ వెంకటేశ్వర చిన్న తిరుపతి దేవాలయం లో జరిగిన ఘాతుకం పదిమంది అమాయక భక్తులు మరణించారు. నేడు హిందూధార్మిక సమాజం పెంచి పోషిస్తున్న భావజాలాన్ని వ్యతిరేకించాలని తల్లులుగా చనిపోతున్న తల్లుల్లారా మీ పిల్లలకి నేర్పాలిసింది భక్తి కాదు జ్ఞానమని మహిళ నేతలు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సభకు గిరిజన హక్కుల సాధన సంఘం రాష్ట్ర కన్వీనర్ బచ్చల విప్లవ కుమార్ , అధ్యక్షత వహించారు. అలాగే సిపిఐ,సిపిఎం, సిపిఐఎంఎల్ లిబరేషన్, సిపిఐ ఎంఎల్ ప్రజా కళా మండలి, ప్రగతిశీల కార్మిక సమైక్య, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం ఉద్దాన విద్య అభివృద్ధి వేదిక తో పాటు వివిధ వామ పక్ష,ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు బొడ్డపాడు గ్రామ పంచాయితీ ఎక్స్ సర్పంచ్ లు,ఎక్స్ ఎంపిటిసిలు, యువజన సంఘాల ప్రతినిధులు లు ప్రసంగించారు. వారి ఇరువురితో పాటు పయనించిన, కుటుంబ సభ్యులు, బొడ్డపాడు గ్రామ ప్రజలు,వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. విప్లవ సాంస్కృతిక కార్యక్రమాలు, విప్లవ గీతాలతో సభ విజయవంతంగా ముగిసింది..సభ విజయ వంతం చేసిన ప్రజలు ,ప్రజాస్వామిక వాదులకు ఇరువురు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదులు తెలిపారు...

# నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన

● రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల,నవంబర్ 02(ప్రజా వాణి)** కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాడ కృష్ణారావు ఆదివారం రోజున పరిశీలించారు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ మెట్టుపల్లి మండలంలోని వేంపేట మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామాలలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు చిట్టాపూర్ గ్రామంలో చెరుకు పంటను పరిశీలించారు అనంతరం జువాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసివేసిందని దానివల్ల ఈరోజు రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఆదివారం రోజున రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారిని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతారని వారు అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాని దని జవ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ఫ్ అధ్యక్షులు నాయని సురేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి యతి రాజం నరసయ్య కాంగ్రెస్ నాయకులు అంత డపు లు నరసయ్యకొత్తపెల్లి రాజారెడ్డి యిట్టేది శంకర్ డబ్బా రాజేష్ చిట్టిబాబు షేక్ మహ్మద్ ఆయా గ్రామాలలోని రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల్లోని నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# అండమాన్ అలాగే విజయవాడ మైత్రి సంఘము ఆధ్వర్యములో

● పలాస ఉద్దాన అమరులు కామ్రేడ్ బొడ్డు అప్పారావు, సూర్యనారాయణల సంతాప సభ జరిగింది ..





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస ఉద్దానము బొడ్డపాడుకు చెందిన బొడ్డు అప్పారావు అలాగే బచ్చల సూర్యనారాయణ లా సంతాప సభలో జరిగింగి.. అండమాన్ దీవుల్లో ఉన్న బొడ్డపాడు శ్రీ జగదీశ్వర సంఘం భవనంలో అమరులు కామ్రేడ్ బొడ్డు అప్పారావు గారికి. కామ్రేడ్ బచ్చల సూర్యనారాయణ బొడ్డపాడు జగదీశ్వర సంఘం సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు అలాగే ఇతర గ్రామస్తులు ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. విజయవాడ లో మైత్రీ సంఘము ఆధ్వర్యములో సంతాప సభ జరిగింది ఈ సందర్భంగా బొడ్డపాడు గ్రామ అధ్యక్షులు మద్దిల శంకరరావు మరియు గ్రామ జనరల్ సెక్రెటరీ బొడ్డపాడు డిల్లేరావు. యూత్ ప్రెసిడెంట్ బొడ్డు కాంతారావు యూత్ జనరల్ సెక్రెటరీ గేదెల ధర్మారావు మరియు పి. తాతారావు ఎం. రమేష్ డి. నాగేష్ బి.సురేష్ జి. కుమార్ స్వామి బి. సుందరయ్య పి. ఆనంద్ రావు బి. భువనేశ్వరి ఎస్. మాధవి పి. కూర్మారావు బి. కృష్ణారావు తదితర సభ్యులు అలాగే వాళ్ళ కుటుంబ సభ్యులు వారిని స్మరించుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వాళు గతంలో చేసిన సేవలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. వాళ్లను మార్గదర్శకత్వాలుగా భావించి మంచి బాటలో నడవాలని అందరూ అభిప్రాయపడ్డారు.

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో

● ప్రత్యేక పూజలు చేసిన విద్య సాగర్ రావు





**కోరుట్ల,నవంబర్ 02 (ప్రజా వాణి)** కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజనమ్మ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తి సేవ అనే రెండింటినీ సమానమైన భావంతో ఉన్నతంగా నిలబెట్టే. ఆచరణలో భాగంగా కళ్యాణోత్సవానికి విచ్చేసిన గ్రామస్థులు భక్తులందరికీ స్వయంగా ముందుకు వచ్చి అన్నదాతలుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు

సోమవారం ,
నవంబర్ 03, 2025
మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక




# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ



**రాయికల్: నవంబర్ 02 (ప్రజావాణి)** :జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీసూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజును పురస్కరించుకుని ప్రత్యేక పల్లకి సేవా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ......సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం, ఆయుష్మానుభవం, విజయం,ధనం ప్రసిద్ధి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్, చైర్మెన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి, స్వాతి,చెన్నూరి శ్రీధర్– సరోజన,జోగ రమేష్ –లత, ప్రవీణ్,తోటప్రసాద్,గంగాధర్,అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కోహెడ - ఇందుర్తీ (ఎల్లమ్మ వాగు వంతెన) పై రహదారికి తాత్కాలిక మరమ్మతులు



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇందుర్తీ – కోహెడ ఎల్లమ్మ వాగు పై వంతెనకు ఆదివారం అధికారులు మరమ్మతులు చేపట్టారు. రాష్ట్ర బి. సి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు పూర్తి చేశారు. రోడ్డు మరమ్మతులు చేసినందుకు గాను గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చింతపుల నరేందర్,AMC డైరెక్టర్ బొడిగా పర్శరాములు,ఓగులాపూర్ గ్రామశాఖ సీనియర్ నాయకుడు బద్దం నారాయణరెడ్డి ఉన్నారు.

# ప్రైవేటు వాహనాలలో ప్రయాణం ప్రమాదకరం

- ఆర్టీసీ లో ప్రయాణం సురక్షితం ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం సుఖవంతం శుభప్రదం




**కోరుట్ల,నవంబర్ 02(ప్రజా వాణి)** కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేయాలని ఆర్టీసీ ప్రయాణం సురక్షితం సుఖవంతంగా ఉంటుందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటన లో తెలిపినారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి రెండు రాజధాని ఏసీ బస్సులు ఉండేవని ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణ తో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రతిరోజు నాలుగు బస్సులు (2ఏసీ..2 నాన్ ఎసీ) నడుస్తున్నాయన్నారు. కోరుట్ల నుండి కనిగిరి పామూరు కనిగిరి వింజమూరు కూడా రెండు బస్సులతో మొదలై ప్రయాణికుల మంచి ఆదరణతో నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు నడుస్తున్నాయన్నారు. కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో ఈరోజు లేదా రేపు కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్లకి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుందని. వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్ లు వస్తున్నాయి. అలాగే కనిగిరి పామూరు ఆంధ్ర సర్వీస్ లకు కూడా చాలా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నాయన్నారు. ఈ మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ ట్రావెల్స్ లలో వెళ్ళిపోతున్నారు. కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య, కనిగిరి– పామూరు వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయింది. కావున బస్సులు కూడా తగ్గిపోయే అవకాశం ఉందని ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేసి సురక్షి తమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొందాలని... ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులును పెంచే అవకాశం ఉంది. మీ సురక్షిత ప్రయాణం కొరకు టీజీఎస్ ఆర్టీసీ ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు సంస్థ భద్రత అంశాలపై ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. మెయింటెనెన్స్ విభాగం బస్సు భద్రతకు సంబంధించిన నిర్వహణ యొక్క అన్ని భద్రత అంశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికుల భద్రతకై అగ్నిమాపక పరికరాలను డ్రైవర్ క్యాబిన్ వద్ద అత్యవసర ద్వారం వద్ద అమరుచారు ప్రతి బస్సులో వెనక సీట్ ల వద్ద అత్యవసర ద్వారం అమర్చబడి ఉంటుంది కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలను కొని తెచ్చుకోకుండా ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో ప్రేమతో ఆదరించి ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేసి సురక్షితంగా మీ యొక్క గమ్యస్థానాలకు చేరాలని ప్రజలందరికీ మరొక్కసారి తెలిపారు
దళితులు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నప్పటికీ వివక్షకు గురి కాక తప్పదా?’

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై కోర్టులోనే దాడి జరిగి కొన్ని రోజులు గడుస్తున్నా నేటి వరకు నిందితుడిపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య అన్నారు. అదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ‘దళితుడైన జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని దళిత జాతిపై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని అన్నారు. ఈ దాడి చేసిన నిందితుడితో పాటు అతడి వెనుక ఉన్న శక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. అత్యున్నత స్థానంలోని దళితుడి పైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటి? గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన వ్యక్తి ఉంటే పోలీసులు ఇలానే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారా? దళితులు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నప్పటికీ వివక్షకు గురి కాక తప్పదా?’ అని, జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వలననే ఈ దాడి జరిగిందని ఆయన స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తులు ఉంటే ఈ దాడి జరిగి ఉండేదా అని, ఇంత కుల వివక్ష పాటించడం అత్యంత అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



**కోరుట్ల,నవంబర్ 02(ప్రజా వాణి)** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం జరిగిన స్వామివారి కల్యాణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి చిట్టిబాబు డబ్బా రాజేష్ తదితరులు ఉన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్
- నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నేతలు...





**మేడిపల్లి నవంబర్ 02( మన ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మేజారిటీతో గెలిపిస్తాయని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్,బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, వివిధ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సాయిపేట శ్రీనివాస్,వెంకటేశం,ముప్పు రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం కోసం స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని,ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ విజయాన్ని సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం తమ లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, పాండురంగారెడ్డి,సోమయ్య, సతీష్,మహేష్,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 02):** పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నవంబర్ 8, 9, 10 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి బాలబాలికల అండర్–17 కబడ్డీ పోటీలు, అలాగే జనవరి నెలలో నిర్వహించనున్న జాతీయస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పినపాక జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణకు చేపడుతున్న ప్రాంగణ నిర్మాణం, కోర్టుల స్థల వ్యవస్థాపన, వసతి, భద్రతా చర్యలు మరియు మౌలిక సదుపాయాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరగబోయే ఈ కబడ్డీ పోటీలు భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీలకు వేదికగా మారబోతున్నాయి. కాబట్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతిష్టకు తగ్గట్టుగా ఈ కార్యక్రమాలు అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించాలి అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు, అధికారులు మరియు వీక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశమున్నందున సదుపాయాల విషయంలో ఎటువంటి లోపాలు ఉండకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. కబడ్డీ పోటీల నిర్వహణకు మొత్తం నాలుగు కోర్టులను ఏర్పాటు చేయాలని, కానీ వీక్షకుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ కంట్రోల్ దృష్ట్యా కోర్టులను సముచిత దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడను తాత్కాలికంగా తొలగించి పక్కనే ఉన్న అటవీ శాఖ నర్సరీ ప్రదేశాన్ని వినియోగించడం ద్వారా స్థలం విస్తరించి, పోటీలు సౌకర్యవంతంగా నిర్వహించగలమని ఆయన సూచించారు. గ్రౌండింగ్ కోసం గ్రావెల్‌ను తక్షణమే సమకూర్చి పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, శానిటేషన్, ఆరోగ్య శిబిరం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకల నియంత్రణ, భద్రతా సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రతి శాఖ సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడా శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, అటవీ, ఆరోగ్య శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎంపీఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.






**భద్రాద్రి జిల్లా బ్యూరో మన ప్రజావాణి (నవంబర్ 02):** జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %–% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యలపై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# నేలకొండపల్లి వాసవి భవన్లో ప్రాంతీయ సదస్సులు

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యామ్ ప్రసాద్
- పాల్గొన్న కొత్త రమేష్ శారదా దేవి తెల్లాకుల అశోక్ జయశ్రీ








**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి నవంబర్ 2:** స్థానిక నేలకొండపల్లి వాసవి భవన్లో కొత్త రమేష్ శారద దేవి మరియు తెల్లాకుల అశోక్ జయశ్రీ ప్రాంతీయ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ య ర్రం సుజాత, ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాసులు విచ్చేశారు కొత్త రమేష్ శారదా దేవి%శ్రీబ% సభాధ్యక్షులుగా వారి రీజియన్ లో ఉన్నటువంటి కపుల్స్ నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచి, 20 20 నేలకొండపల్లి, కపుల్స్ నేలకొండపల్లి, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం సంవత్సరకాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు మరియు మెంబర్స్ అందజేశారు వారిలో శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షురాలు కొత్త శారదా దేవికి శ్రీవాసా లక్ష్మీ వైభవ్ సూపర్ బెస్ట్ అవార్డ్స్ అందజేశారు జోన్ చైర్మన్ అత్తులూరి నాగలక్ష్మి కి సూపర్ బెస్ట్ అవార్డు అందజేశారు మిగతా వారికి బెస్ట్ క్లబ్ అవార్డ్స్ అందజేశారు తెల్లాకుల జయశ్రీ అశోక్ ప్రాంతీయ సదస్సులో వాసవి క్లబ్ గ్రేటర్ నెలకొండపల్లి , 20 23 నేలకొండపల్లి, వనిత భక్తులం దాస్ నేలకొండపల్లి, పరిత ముదిగొండ, వాసవి క్లబ్ ముదిగొండ ఈ ఐదు క్లబ్స్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు ఈ సంవత్సర కాలంలో చేసినటువంటి కార్యక్రమాలను బ్యానర్ ప్రజెంటేషన్ రూపంలో అందజేశారు. వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు , వాసవి క్లబ్ 20 23 అధ్యక్షులు బో న గిరి రామ శేషయ్యలకు తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ అవార్డులు అందజేశారు వలకా భక్త రామదాసు అధ్యక్షురాలు కొత్త నవ్యకు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు మిగతా వారికి జనరల్ ప్రాంతీయ సదస్సు అవార్డులు అందజేశారు. దోసపాటి ఉషారాణి కి తరుణ్ గౌతమ్ సూపర్ బెస్ట్ జోన్ చైర్ పర్సన్అవార్డు అందజేశారు ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సభాధ్యక్షులను ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూ రి హనుమంతరావు, జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు అభినందనలు తెలియజేశారు అవార్డ్స్ గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నెక్స్ ఇయర్ పర్మినెంట్ ప్రాజెక్టులు చేయాలని సూచించారు.

# సత్యనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు







**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (మన ప్రజావాణి):** కార్తీక మాసం సందర్భంగా ఆదివారం స్థానిక గెరికభావి గూడెం వద్ద ఉన్న వైదిక యోగ ఆరోగ్య కేంద్రం ఆశ్రమంలో ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, రమాదేవి, నిర్మల,ప్రీతీ, పద్మ, సాయి శ్రీ, వెన్నెల, పద్మావతి,రాధిక, సుజాత, చొక్కారపు వెంకటేశ్వర్లు, ఏచూరి ద్రోన్ కుమార్, మిర్యాల దేవేందర్, వినోద్, కరుణాకర్ గురూజీ, భూపాల్ రెడ్డి, నవీన్, మమత, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారు. వీటి కాలనీలో కార్తిక సందర్భంగా వీటి కాలనీలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల శ్రీనివాస్, రచన,బండారు ప్రసాద్, భావన శ్రీనివాసరావు, లవ కుమార్, సంతోష్, డాక్టర్ కజం సందీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఆలంపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆస్తి తిరిగి స్వాధీనం

● కార్యకర్తల విజయోత్సవం పొదెం

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (నవంబర్ 02):** కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, మణుగూరు పార్టీ కార్యకర్తల ఆస్తి కబ్జాదారుల వద్ద నుండి తిరిగి కాంగ్రెస్ ఆధీనంలోకి రావడం పార్టీకి ఒక శుభపరిణామం అని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. "డీసీసీ అధ్యక్షులుగా నేను, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక %-% మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం," అని తెలిపారు.ఆదివారం రోజు పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి, గతంలో బిఆర్ఎస్ పార్టీ భవనంగా మార్చబడిన ఇందిరా భవన్‌ను తిరిగి కాంగ్రెస్ కార్యాలయంగా స్వాధీనం చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ ప్రతీకగా



ఉన్న ఇందిరా భవన్‌ను బిఆర్ఎస్ భవన్‌గా మార్చి, జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అన్యాయానికి ముగింపు పలుకుతూ, నేడు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గుర్తులు తొలగించి, కాంగ్రెస్ జెండాను తిరిగి ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకత్వం, త్యాగం చేసిన కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకి వచ్చింది- పొదెం. గతంలో సీఎల్పీ లీడర్ గా భట్టి విక్రమార్క, నా నేతృత్వంలో కాంగ్రెస్ భవనాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లినప్పుడు, టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకున్న విషయం కార్యకర్తలకు, నాయకులకు సుపరిచితం. ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మణుగూరు పర్యటన సందర్భంగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తల కృషితో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇప్పుడు ఆ మాటను నిజం చేస్తూ, కార్యకర్తల త్యాగం, పట్టుదల ఫలించింది. ఇది కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణం. కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు – కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారు.

# కార్మిక వర్గ హక్కులకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కండి

● సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ




**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (మన ప్రజావాణి):**కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులం దరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియ మర్రిగూడ మండల జనరల్ బాడీ సమావేశం నక్క నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1970 లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిఐటియు మర్రిగూడ మండల కన్వీనింగ్ కమిటీని 17 మందితో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు మర్రిగూడ మండల నూతన కన్వీనర్ గా ఏర్పుల పద్మ, సిఐటియు నాయకులు ఏర్పుల లింగస్వామి, రమా వత్తు రాజు నాయక్, మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత,ఎస్.కె కాసిం, పెరుమండ్ల మంజుల, ఏరుకొండ రాఘవేంద్ర, కొట్టం యాదయ్య, ఆయిలి కృష్ణయ్య, పగిళ్ల పురుషోత్తం, జిల్లా అమృత, గంట మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా నాటి పేర్లే దర్శనమిస్తున్నాయి..

- కాశీబుగ్గ వ్యవసాయ మార్కెట్ కార్యాలయము మీద ఉన్న భవన మీద ఇంత వరకు పేరు మార. లేదు..
- వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మారారు..
- అయినా ఇక్కడ.రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న పేరు రైతు సేవా కేంద్రంగా పేరు ఎప్పుడూ మారేది?
- వైసీపీ ప్రభుత్వం రైత ులు. కోసము ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ...
- సర్కాలు మారి ఏడాది దాటిన పాత సర్కారు పేర్లూ మారలేదు..




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ఆంధ్ర ప్రదేశ్ లో. పాలకుల మారినా ప్రభుత్వ కార్యాలయాల్లో పేర్లు కూడా ఇక్కడ మారలేదు.. ఇందుకు సంబంధించిన కాశీబుగ్గ లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయము వద్ద ఉన్న భవన సముదాయము మీద ఉన్న పేరు ఏడాది దాటినా మారలేదు.. గత ప్రభుత్వము రైతులు కోసము ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే పాత ప్రభుత్వము మారిన కాశీబుగ్గ లోని వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటి కార్యాలయము భవనము మీద ఇంత వరకు ఇప్పుడు ఉన్న అధికారులు పేరు మార్చ లేదనీ ఇక్కడ చర్చ జరుగుతుంది.. కొత్తగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయము చైర్మన్ మారినా ఇక్కడ సర్కార్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయము వద్ద ఉన్న భవన పై రైతు సేవా కేంద్రంగా. పేరు ఉండాలి..కానీ పలుకులు మరి ఏడాదిన్నర కాలం దాటుతున్న ఇక్కడ వ్యవసాయ కార్యాలయం భవనము మీద పేరు మారలేదని ఇక్కడ చర్చ జరుగుతుంది.. ఇప్పటికైనా కొత్త వ్యవసాయ మార్కెట్ కార్యాలయము పాలకులు జోక్యం చేసుకొని ఇక్కడ జరుగుతున్న చర్చకు తగిన సమాధానము. చెప్పే అవకాశం ఇవ్వాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# ఈనెల 9 న జరిగే మహాసభను విజయవంతం చేయాలి



**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (మన ప్రజావాణి)::**నవంబర్ 9 వ తారీఖున నల్గొండ జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జెఎసి మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని చండూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర నాయకులు బరిగెల దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ 90% ప్రజలు తమకు రావాల్సిన రాజ్యాంగ హక్కులను 10 శాతం లేని అగ్రవర్ణాల దగ్గర అడుక్కోవాల్సి వస్తుందని ఈ 90% ప్రజలకు వారి హక్కులు %ఽ% రాజ్యాధికారం సాధించుకునే సాధన నే ఈ జెఏసి కాబట్టి జేసీ ఆధ్వర్యంలో జరిగే ధర్మ యుద్ధం సభను పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు ఇరిగి సుధాకర్, లింగయ్య, జేఏసీ చండూరు మండల్ నాయకులు ఇరిగి శంకర్, దామేర శ్రీశైలం, బుష్పాక రాజేష్, పొట్టి పాక సుమన్, సిహెచ్ వెంకటేష్, చిలుక రాజు శివ, మునుగోడు మండల నాయకులు లింగస్వామి, గట్టుపల్ మండల నాయకులు మారయ్య, నాంపల్లి మండల నాయకులు రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- రైతులకు న్యాయం చేకూర్చే విధంగా సర్వే నివేదికను త్వరగా కేంద్రానికి పంపాలి..
- నష్టపోయిన పంటలను సర్వే చేయడంలో నిర్లక్ష్యం..
- కొనుగోలు కేంద్రం సందర్శించిన సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి..



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని,ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం చెప్పే మాటలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను రాంగోపాల్ రెడ్డి సందర్శించి, రైతులతో మాట్లాడారు.భారీ వర్షాలకు సెంటర్ లో వరి ధాన్యం మొలకలు ఎత్తి రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.మరో తుఫాను వచ్చేందు కు సిద్ధంగా ఉన్నప్పటికీ కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని సర్వే చేసి ఆదుకోవడంలో చేతులు దులుపుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని,వెంటనే సర్వే చేసి అట్టి నివేది కను కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తుందన్నారు. ఇప్పటికే రైతులకు చాలా నష్టం జరిగిందని మరోసారి నష్టం జరగకుండా ఉండాలంటే యుద్ధ ప్రాతిపదికన తడిసిన ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాలని రాంగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బరిగెల మోహన్, గూళ్ల రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కూన పోచయ్య,రైతు సంఘం నాయకులు కాంతల శ్రీనివాస్ రెడ్డి,కూన ముత్తయ్య, బజారు రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి,అల్వాల శ్రీనివాస్ రెడ్డి,కూన భూమయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన - ఎస్సీ కాలనీ

**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (మన ప్రజావాణి):**నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలోని ఆకారపు యాదమ్మ మల్లయ్య వారు అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎస్సీ కాలనీ వారు క్వింటాల్ బియ్యం వంట సరుకులు అందజేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకారపు శ్రీకాంత్ మొండి కత్తి పరమేశ్ ఆమలూరి రవి కుమార్ ఆకారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో వృధా ఖర్చులు తగ్గించి విద్యారంగానికి ఎక్కువ నిధులు ఏర్పాటు చేయాలి

**నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (మన ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నలగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చొల్లేటి యోగేంద్రనాథ్ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన 42 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో యోగేంద్రనాథ్ విశేష కృషి చేశారని అందరూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ను హాలో పేతం చేయడానికి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపుదలలో కృషి చేస్తూ పనిచేయాలని ప్రభుత్వ బడి పేదల బడి కాదని అన్ని వర్గాల ప్రజలు చదివే బడి అని ఇటువంటి బడులను సంస్కరించడంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంబిస్తుందని పిల్లలు ఉన్న ఆవాసాలలో బడులు లేవని, బడులు ఉన్నచోట పిల్లలు లేరని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక అనేక వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హైదరాబాదులో ఎల్కేజీ కి 8 లక్షల ఫీజు వసూలు చేయడం దారుణమని ప్రవేట్ బడులలో ఏసి సౌకర్యాన్ని కల్పించినంత మాత్రాన విద్యా ప్రమాణాలు ప్రమాణాలు మెరుగు పడయని సమాజంలో అంతరాలు పోవాలంటే కి సమానమైన నాణ్యమైన విద్య ప్రభుత్వ రంగంలోనే సాధ్యమని ప్రైవేట్ బడులలో ఎన్రోల్మెంటు పెరగకపోతే టీచర్ల మీద ఆ నెపాన్ని నెట్టివేయడం సరికాదని వందమంది లో 60% మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదివించాలంటే అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 60 శాతం రెండే బిల్డింగ్లలో నడుస్తున్నాయని అటువంటి వ్యవస్థను తొలగించాలని వాటిని బాగు చేసేది చదువు కాదని ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలను ఇక సదుపాయాలను అన్ని రకాల ఉపాధ్యాయులను నియమించినప్పుడే విద్యాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వాలు వృధా ఖర్చులు చాలా రకాలుగా చేస్తున్నదని వృధా ఖర్చులను తగ్గించినట్లయితే ప్రభుత్వ విద్యారంగానికి ఎక్కువ



నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 లో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచా రని సమాజంలో అంతరాలు తొలగాలంటే పిల్లలందరూ ఒకే బడిలోనే చదవాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేయఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వం విద్యకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటేశం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ, రాష్ట్ర సహకార శాఖ రిటైర్డ్ అడిషనల్ రిజిస్ట్రర్ సొల్లేటి బాలరాజు, తెలంగాణ ప్రధానోపాధ్యా యుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు జిల్లా సమగ్ర శిక్ష నల్లగొండ జిల్లా ఏయంవో ఆర్ రామచంద్రయ్య శిక్ష సీఎంవో కే రవీందర్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నడపరాజు వెంకన్న, సన్మాన గ్రహీత గురువు సీనియర్ రిటైర్డ్గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగరాజు లక్ష్మీనరసింహా రావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొండ కింది అంజిరెడ్డి, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాం సుందర్, చందంపేట ఎంఈఓ పగిడిపాటి నరసింహ, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గేర నరసింహ , సిహెచ్ రామలింగయ్య, కొమ్మరాజు సైదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు. తిప్పర్తి టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎండి కైరుద్దీన్ స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# ఆరునెలల పాటు బెండకాయ నీళ్ళు తాగితే ఏమవుతుంది

ఇటీవల కాలంలో మనలో చాలా మందికి ఆరోగ్యం పైన శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండాలని, మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, ముఖ్యంగా బరువు విషయంలో జాగ్రత్తగా ఉండాలని చాలా మంది భావిస్తున్నారు. అలాంటివారు ఇటీవల కాలంలో బెండకాయ నీళ్ల తాగడానికి ఎక్కువ ఇష్టపడుతున్నారు. అసలు ఈ బెండకాయ నీళ్లతో ఏం జరుగుతుంది? ఆరు నెలపాటు బెండకాయ నీళ్లు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి తెలుసుకుందాం .బెండకాయ నీటితో బోలెడు హెల్త్ బెనిఫిట్స్బెండకాయ నీళ్లు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి ని కలిగి ఉంటుంది. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. బెండకాయ నీళ్లు రక్తం గడ్డకట్టడానికి అవసరమైన విటమిన్ కే ఉండడంవల్ల మన శరీరానికి ఎంతో మంచిది. ఈ పానీయం మన ఎముకల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. మన శరీరానికి కావలసిన క్యాల్షియంను, మెగ్నీషియం ను అందిస్తూ ఫ్రీ రాడికల్స్ తో పోరాటం చేస్తుంది.డయాబెటిస్ కంట్రోల్ బెండకాయ నీళ్లను తయారు చేసుకోవడానికి రాత్రిపూట నాలుగు బెండకాయలను శుభ్రంగా కడుక్కొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి గ్లాసు నీళ్లలో నానబెట్టుకోవాలి. దీనిని ఫ్రిజ్లో పెట్టి తెల్లారే బెండకాయ ముక్కలు తీసివేసి ఆ నీటిని తాగాలి. ఇలా ఆరు నెలల పాటు చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. బెండకాయ నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు, మధుమేహాన్ని కంట్రోల్ చేయడానికి దోహదం చేస్తాయి.బరువుకు చెక్, ఇంకా జీర్ణ ఆరోగ్యం కూడా బెండకాయ నీటిలో అధిక ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల ఇది మన శరీరంలో జీర్ణక్రియకు సహాయపడుతుంది. అంతేకాదు మలబద్ధకాన్ని కూడా నివారిస్తుంది. మన గట్ ఆరోగ్యానికి బెండకాయ నీళ్లు మద్దతుని ఇస్తుంది. బెండకాయ నీరు తక్కువ క్యాలరీల తోను, అధిక పోషకాలతో ఉండటం వల్ల బరువు తగ్గాలని భావించే వారికి ఇది మంచి ఎంపిక. బెండకాయలలో ఉండే ఫైబర్ మనకు ఆకలిని తగ్గించి కడుపునిండిన భావనను కలిగిస్తుంది.చర్మ ఆరోగ్యానికి బెస్ట్.. కాకుంటే వారు జాగ్రత్త బెండకాయ చర్మ ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. ప్రతిరోజు క్రమం తప్పకుండా మితంగా బెండకాయ వాటర్ ను తీసుకుంటే మీ శరీరంలో మార్పును గమనించవచ్చు. అయితే అనారోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించి, వైద్యుల సూచన మేరకు బెండకాయ నీళ్లను తాగడం మంచిది.

# ముఖ్యమంత్రి గారు రైతులని పట్టించుకోండి...!

- పాకిస్తాన్ పై ఉన్న ప్రేమ రైతులపై చూపించండి.
- పంట నష్టపోయిన పట్టించుకునే నాధుడే లేరా...?
- రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలి.
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.
- నేలకొండపల్లి మండలం లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బిజెపి నేతలు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ముఖ్యమంత్రి వెంటనే పట్టించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి పాకిస్తాన్ దేశంపై ఉన్న ప్రేమ మన రైతాంగంపై లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నేలకుండపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించిన ఆయన, దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని నాలుగు రోజులైనా నేటి వరకు ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయికి వచ్చి పంటలను పరిశీలించలేదని రైతులు తమ ఆవేదనను జిల్లా అధ్యక్షులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికలపై పెట్టిన దృష్టి కాస్త పంటలు దెబ్బతిన్న రైతులపై పెట్టాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని విమర్శించారు. గత ఏడాది జిల్లాలో కురిసిన తుఫాన్ వల్ల దాదాపు 40 వేల ఎకరాలపైగా పంట నష్టం జరిగినప్పటికీ, నేటి వరకు వారికి నష్టపరిహారం అందలేదని గుర్తు చేశారు. గత మూడు రోజుల క్రితం సంభవించిన 'మెంత' తుఫాన్ వలన ఖమ్మం జిల్లాలో 62 వేల ఎకరాలపైగా పంట నష్టం జరిగిందని చెప్పారు. అధికారులు మాత్రం పంట నష్టం జరిగిందని కాకి లెక్కలు ప్రభుత్వానికి చూపించారు తప్ప క్షేత్రస్థాయిలో పరిశీలనకు మాత్రమే రాలేదని విమర్శించారు. జిల్లాలో అధికారులు ప్రకటించిన దాని కంటే పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని, అంచనా ప్రకారం జిల్లాలో 90,000 ఎకరాలపైగా పంట నష్టం వాటిల్లిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల విషయంలో భీమా (బీమా) ను అమలు చేయకపోవడం వల్ల ప్రతి ఏటా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని, అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని గుర్తు చేశారు. దీంతో పాటుగా రైతులకు పెట్టుబడి అవసరమైన రుణాలను ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని, వ్యవసాయానికి సంబంధించిన ఏ విషయంలోనైనా కూడా రేవంత్ ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ఎక్కడికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాలలో పాకిస్థానీ పోగొట్టడం ఆపి రాష్ట్రంలో నష్టపోయిన రైతులను పట్టించుకోవాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇక జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వారికి కాంటాక్ట మీద పైసల మీద ఉన్న ప్రేమ రైతులపై కనిపించడం లేదని విమర్శించారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటల నష్టపోయి రైతులు విలవిలలాడుతున్న జిల్లా మంత్రులు మొఖం కూడా చూపించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షలు రవి రాథోడ్, బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బారావు,జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు కందరబోయిన వెంకటరమణ, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, కొండా హర్షవర్ధన్, తంగెళ్ల సతీష్, బానోత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బిజెపి మండల కమిటీకి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ప్రశంస లు నెలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో మండల బిజెపి శాఖ పలు సమస్యలపై ప్రధానంగా రైతులు స్థానిక సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా మండల కమిటీ అధ్యక్షుడు సుధాకర్ తో పాటు మండల కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

# ప్రతీరోజూ పచ్చి మిరపకాయలు తింటే ఏమవుతుంది?



ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారాన్ని తీసుకోవడానికి అన్ని రకాల కూరగాయలను తింటారు. అయితే కూరగాయలతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడంలో పచ్చిమిర్చి కూడా కీలక భూమిక పోషిస్తుంది. ప్రతి ఒక్కరూ నిత్యం తమ భోజనంలో పచ్చిమిరపకాయలను ఉండేలా చూసుకుంటే ఇది మీ చర్మ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుందని చెబుతారు. పచ్చి మిర్చితో చర్మ ఆరోగ్యం పచ్చిమిరపకాయలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుందని, ఇది మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందని, చర్మానికి మేలు చేస్తుందని చెబుతారు. పచ్చిమిర్చిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయని చెబుతారు. పచ్చి మిర్చి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించటానికి సహాయపడుతుంది. చర్మం మీద ముడతలు తగ్గించటంలో పచ్చి మిర్చి ఎంతో దోహదం చేస్తుందని అంటున్నారు. గుండె ఆరోగ్యం, శరీర జీవక్రియకు బెస్ట్ పచ్చి మిరపకాయలు తింటే రక్త ప్రసరణ మెరుగ్గా జరుగుతుందని, కొలెస్ట్రాల్ తగ్గుతుంది అని, గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని చెప్తున్నారు. పచ్చిమిరపకాయలు విటమిన్లు మరియు యాంటీ ఆక్సిడెంట్ల ముఖ్యమైన పోషకాలతో మన శరీరానికి మేలు చేకూరుస్తాయని చెబుతారు. పచ్చిమిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయం చేస్తుందని, పచ్చిమిరపకాయలను తినడం వల్ల శరీర జీవక్రియ రేటు పెరిగి కొవ్వు తగ్గడానికి దోహదం చేస్తుందని చెబుతారు. పచ్చి మిర్చి తో బరువుకు చెక్ పచ్చిమిర్చి తింటే బరువు తగ్గడానికి కూడా దోహదం చేస్తుందని చెబుతారు. పచ్చి మిర్చి మనకు సహజ నొప్పుల నివారిణిగా ఉపయోగపడుతుందని అంటారు. అయితే పచ్చిమిరపకాయలను అతిగా తినడం మంచిది కాదని, పచ్చిమిరపకాయలను పరిమితంగా తినడం మనకు ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందని అంటారు. అతిగా తింటే అనర్థం.. ఇలా తింటే బెనిఫిట్ పచ్చిమిరపకాయలు ఆరోగ్యానికి మంచిదని, అతిగా తింటే అనవసరంగా కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయని అందుకే అతిగా తినకూడదని సూచిస్తున్నారు. ప్రతిరోజు రెండు నుంచి మూడు పచ్చిమిరపకాయలు తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. పచ్చి మిర్చి మితంగా తింటే ఎటువంటి హాని జరగదని అలా కాకుండా ఎక్కువ పచ్చిమిరపకాయలు తింటే కడుపులో మంట జీర్ణ సంబంధమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# ముదిగొండలో ఆగని మట్టి మాఫియా..?

- పత్రికలో వార్త కథనాలు వచ్చినప్పుడు కొంతకాలం విరామం..
- ఆ తరువాత ఆదివారం అదునుగా చూసి.. కొనసాగుతున్న దందా
- అధికారుల నిర్లక్ష్యంతో .. బరితెగిస్తున్న వైనం..?
- పైగా కొందరు ఫోన్లలో సంప్రదిస్తూ ఆ రాలు
- అనుమతులనే దుకాణం ఉంటే ఆ రాలతో పని ఉండదు కదా..
- ముదిగొండ పోరాటం అమరవీరుల సాక్షిగా ఆగడాలకు అడ్డుపద్దు లేకుండా కొనసాగుతోందా..?
- మాఫియాకు అండగా ఎల్లో జర్నలిస్టులు..?
- ఓ విలేకరిని దూషించిన వ్యవహారం తెలవదా..?
- కులం పేరుతో దూషించి అరాచకం చేసి అక్రమాలకు పాల్పడితే.. చర్యలు ఉండవా..?
- అసలు మట్టి అవసరం ఉన్నవాళ్లు అనుమతులు లేవంటూ అంటారు..?
- మధ్యలో నీ పెత్తనం ఏంది స్వామి..?
- పది రోజుల క్రితం నేలకొండపల్లి చందా పురం కమలాపురం మధ్య సాగిన మట్టి మాఫియా..
- మళ్లీ అదే మిల్లు. అదే లొల్లి
- అంతా తెలిసే జరుగుతుందా..
- కాసులు కక్కుర్తికి పట్టించుకోని మైనింగ్ రెవెన్యూ అధికారులు..?
- ఇందిరమ్మ ఇళ్లకు అంటూ ఓ కార్పొరేట్ మి ల్లుకు తరలిస్తారా..!













**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం బాణాపురం కమలాపురం పంచాయతీల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టి అక్రమ రవాణా జరుగుతోంది. మట్టి అక్రమ రవాణాపై సంబంధిత అధికారులను సంప్రదించగా ఒకరు ఇద్దరు స్పందిస్తున్నారు క్షేత్రస్థాయిలో కానీ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తహసీల్దార్ మాత్రం స్పందించకపోవడం పట్ల పలు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ సదరు కార్పొరేట్ మి ల్లు యజమాని ఇటీవల ముదిగొండ తాసిల్దార్ కు పాసు పుస్తకాల జిరాక్స్ లు ఇచ్చి వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో మైనింగ్ అధికారులకు తెలియజేస్తామంటూ శుక్రవారం తెలిపినట్లు తెలిసింది. శనివారం అదునుగా చూసి అర్ధరాత్రి వేళ కొంత మట్టిని కార్పొరేట్ మిల్లుకు తరలించినట్టు తెలుస్తోంది. ఆదివారం తెల్లవారుజామున నుండి యధావిధిగా మట్టి అక్రమ రవాణా ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్న వ్యవహారంపై ముదిగొండ ప్రజావాణి విలేకరి కి అందిన సమాచారం మేరకు మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రంకు సమాచారం అందించారు. ఈ దశలో మిల్లు యజమాని స్పందించి ఉన్న పరిస్థితిని వివరించగా కొందరు దళారులు ఏజెంట్లు ప్రశ్నించే గొంతుకలు ఎస్ఐ తో మాట్లాడతాం సీఐతో మాట్లాడతామంటూ ఫోన్ లైన్లో అందుబాటులోకి వచ్చారు.. ఆ మంత్రి తెలుసు ఈ మంత్రి తెలుసు అంటూ అన్నారు. ఈ దశలో మన ప్రజావాణి ఖమ్మం జోక్యం చేసుకొని జిపిఓలు రెవెన్యూ సిబ్బందిని వివరాలు కాదు కదా సమస్య ఏంటి అంటూ ప్రశ్నించగా రాజీమార్గాలు ఎంచుకున్నారు. ఆ తర్వాత సంబంధిత ముదిగొండ పోలీస్ సిబ్బందికి సమాచారం అందటంతో అక్కడికి వెళ్లి మట్టి అక్రమ రవాణా ను అడ్డుకున్నట్లు విశ్వసనీయ సమాచారం వరకు తెలుస్తోంది. ఇదే విషయాన్ని సదరు మిల్లు యజమాని ధ్రువీకరించారు. కానీ సమాజ హితం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చెందే విధంగా వ్యవహరించాల్సిన కొందరు ఎల్లో జర్నలిస్టులు రంగ ప్రవేశం చేసి ఎక్కడ మీది ఏ ఏరియా అంటూ ప్రశ్నించడం విశేషం. మైనింగ్ జిల్లా అధికారి ఇతర అధికారులు ముదిగొండ మండలానికి చెందినవారా... కానీ ఒక పత్రిక ప్రతినిధి ప్రశ్నిస్తే ఎంక్వయిరీలు విచారణలు చేయటం విశేషం అంటే ఏ స్థాయిలో సమన్వయంతో ప్రభుత్వ ఖజానాలను గుల్ల చేస్తున్నారు అర్థం చేసుకోవచ్చని కొందరు స్థానికులు పరిశీలకులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్ అనుమతులు తీసుకొని ఓవర్ లోడ్ లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా రవాణాచేసుకోవాల్సి ఉండగా అదేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఎటువంటి అనుమతులు దుకాణాలు లేకుండా దర్జాగా దందాలకు పాల్పడుతున్న సంబంధిత రెవిన్యూ మైనింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపణలు ముదిగొండ మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మట్టి అవసరమే కానీ ఇందిరమ్మ ఇళ్లకు ము ల్కుపిండి 1400 1200 చొప్పున వసూలు చేస్తున్న విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు కానీ ప్రశ్నించే గొంతుకుల కానీ పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేసి ఎటువంటి నిబంధన లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ముదిగొండ మండలంలో జరుగుతున్న మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని మండల ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.
ట్రాక్టర్లు వేరు ఉంటాయి. టక్కులు వేరే ఉంటాయి కానీ మైనర్లకు డాక్టర్లు అప్పగించి పట్టపగలు మిట్ట మధ్యాహ్నం అర్ధరాత్రి అనే తేడా లేకుండా కాసులు కక్కుర్తికి ప్రయాణికులను ఇబ్బందులు కలిగిస్తూ అతివేగంగా మట్టి అక్రమ రవాణా జరుగుతోందని ప్రయాణికులు వాహనదారులు అంటున్నారు.

# పాలేరు రిజర్వాయర్ మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు ఎప్పుడు..?

- ఆరు సంవత్సరాలుగా పాలకవర్గము లేకపోయినా పట్టించుకోని మత్స్య శాఖ సహాయ సంచాలకులు
- మత్స్య శాఖ ఏడీ ఇన్చార్జిగా కొనసాగుతున్నారని ఎన్నికలు పెట్టరా..?
- ఖమ్మం జిల్లాలో మత్స్య సంఘాలలో వివాదాల చిచ్చు
- అంతా శివ లీలలు..?
- శివయ్య శివయ్య ఇదేమి మాయ.. అంటూ జిల్లా మత్స్యకారుల ఆగ్రహం





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం పాలేరు రిజర్వాయర్ ఎన్నికలు నిర్వహించకుండా జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు వ్యవహరిస్తున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 210 మత్స్య పారిశ్రామిక సంఘాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిల్లో మహిళ మత్స్యకారుల ఎండి చాపల సంఘాలు 34 ఉన్నాయని తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలోని పాలేరులో గత ఆరు సంవత్సరాలుగా మత్స్య పారిశ్రామికసంఘం ఎన్నికలు నిర్వహించకుండా జిల్లా మత్స్య శాఖ అధికారులు తమ గుప్పెట్లో ఉంచుకొని ఇన్చార్జిగా వ్యవహరిస్తూ మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. పైగా ఖమ్మం జిల్లా బాధ్యతలతో పాటు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జిగా కొనసాగుతున్నట్లు సమాచారం అందుతుంది. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని చేపల చెరువుల్లో నిత్యం మత్స్యకారుల మధ్య ఘర్షణలు జరుగుతున్నట్లు సమాచారం అందుతుంది ప్రభుత్వ జీవోల ప్రకారం వ్యవహరించాల్సిన సంబంధిత మత్స్యశాఖ సహాయకులు సిబ్బంది ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని జిల్లా మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని చే పల చెరువుల్లో వివాదాలను ఆసరాగా తీసుకొని జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలోని కొందరు సిబ్బంది కాసులు దండుకుంటున్నట్లు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఖమ్మం జిల్లాలోని ఓ చెరువులో సుమారు 50 మంది సభ్యులను బయలు రికార్డులు ప్రకారం నమోదు చేసి సభ్యత్వాలు కల్పించినందుకు సుమారు రెండు లక్షల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. కాగా అదే చెరువులో శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారుజామున వరకు ఎటువంటి అనుమతులు లేకుండా చేపల వేట కొనసాగించినట్లు సమాచారం అందింది. పట్టిన చేపలను ఆంధ్ర ప్రాంతానికి తరలించినట్లు తెలిసిన నేపథ్యంలో సదరు మత్స్య శాఖ సహాయ సంచాలకులను వివరణ కోరేందుకు మన ప్రజావాణి ఖమ్మం జిల్లా ప్రతినిధి వీరభద్రం పలుమార్లు ఫోన్లో వివరణ కోరేందుకు సంప్రదించగా సదరు అధికారి స్పందించకపోవడం విశేషం. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యాలయంలో గడిపిన సదరు అధికారి ఓ చేపల చెరువు వ్యవహారంలో మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో ఉన్నట్లు అన్నారు. అనంతరం మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి పలుమార్లు ప్రశ్నించిన నేపథ్యంలో రాత్రి 8 గంటల వరకు కూడా అదే సమీక్ష సమావేశంలో ఉన్నట్లు బాధితులకు స్పష్టం చేయటం విశేషం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహించే అధికారులు ఒక గంట రెండు గంటలు మూడు గంటలు అలా పరిస్థితులు బట్టి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. కానీ ఖమ్మం జిల్లాలోని ఓ చేపల చెరువులో వివాదం జరుగుతున్న నేపథ్యంలో పట్టించుకోకపోగా అర్ధరాత్రి చేపల వేట కొనసాగించటం వెనుక అధికారి అండ దండలు ఉన్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వన్నిబంధనల ప్రకారం చేపల వేట కొనసాగించేందుకు ఫిషింగ్ ఆర్డర్ కోసం పన్నులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తమ జాగరుగా కొందరు అర్ధరాత్రి నుండి తెల్లవారులు చేపల వేట కొనసాగించటం విశేషం. ఇప్పటికైనా ఖమ్మం జిల్లాలో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వ జీవోలను అనుసరించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవహారంపై దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కమిషనర్ సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యకారులు కోరుతున్నారు..

రేపటి కథనం..3లో వేచి చూడండి మరికొన్ని ఆధారాలతో... మీకోసం..!

# జూబ్లీహిల్స్ బైపోల్ పొద్దుపొద్దునే బీజేపీ, కాంగ్రెస్ నేతల ప్రచారం



హైదరాబాద్, నవంబర్ 2: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు స్పీడు పెంచాయి. ఉదయం నుంచే పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉదయం యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని మార్నింగ్ వాకర్స్‌ను కోరారు. స్థానికుడు, విద్యావంతుడు, నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి ప్రజలకు అండగా ఉండే వ్యక్తి నవీన్ యాదవ్ అని కొనియాడారు. ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భరించలేని అప్పుల భారాన్ని ప్రజలపై మోపినా.. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అటు అప్పులను, ఇటు సంక్షేమాన్ని మేనేజ్ చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.అటు మార్నింగ్ వాక్‌లో భాగంగా కృష్ణకాంత్ పార్కులో బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మార్నింగ్ వాకర్స్‌ను కోరారు. దేశం అభివృద్ధి చెందాలంటే, అవినీతిరహిత పాలన జరగాలంటే బీజేపీ పార్టీ తోనే సాధ్యమని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలు సాధించిన విధంగానే.. జూబ్లీహిల్స్‌లోనూ బీజేపీ గెలుపునకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ ఉపఎన్నికలో లంకల దీపక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ పహల్గమ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడారని అన్నారు. దేశాన్ని, సైనికులను అవమానించేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. దేశ ప్రజలకు, సైనికులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల తర్వాత మైనార్టీలు గుర్తుకు వచ్చారా? అని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో లబ్ది పొందాలనే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# పీజీ వైద్యవిద్య మేనేజ్‌మెంట్‌ట్ కోటాలో 85% సీట్లు స్థానికులకే - రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబర్ 2: పీజీ వైద్యవిద్య సీట్ల భర్తీలో సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. మేనేజ్‌మెంట్ కోటాలోని 85% సీట్లను స్థానికులతోనే భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది. తద్వారా సుమారు 400 సీట్లు అదనంగా రాష్ట్ర విద్యార్థులకు దక్కే అవ కాశం ఉంది. నేడో రేపో ఇందుకు సంబంధించిన జీవో విడు దలయ్యే అవకాశం ఉండగా సర్కారు నిర్ణయంపై జూనియర్ వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మేనేజ్‌మెంట్ కోటాలో 85శా తం సీట్లు స్థానికులకే : పీజీ వైద్య విద్య మేనేజ్‌మెంట్ సీట్ల కేటాయింపుపై గత కొంత కాలంగా చర్చ సాగుతోంది. మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85శాతం స్థానికులకు కేటాయించాలని వైద్య విద్యార్థులు కోరుతున్నారు. ఆ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విన్నవించారు. మేనేజ్‌మెంట్ కోటాలో 85శాతం సీట్లు స్థానికులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు జీవో విడుదల చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వైద్యారోగ్యశాఖ కార్యదర్శిని ఆదేశించారు. నేడో, రేపో జీవో విడుదల అయ్యే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. ఇప్పటి వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లని ఓపెన్ కేటగిరిలో భర్తీ చేస్తున్నారు. కొత్త నిర్ణయంతో రాష్ట్ర విద్యార్థులకు మేనేజ్‌మెంట్ కోటా కింద అదనంగా 318 సీట్లు దక్కనున్నాయి. మరో 15శాతం అంటే 56 సీట్లు ఓపెన్ కేటగిరిలో ఉంటాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి : రాష్ట్రంలో మొత్తం 31 పీజీ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 12 ప్రభుత్వ, 19 ప్రైవేట్ కళాశాలలు. ప్రభుత్వ కాలేజీల్లో 1472, ప్రైవేట్?లో 1511 కలిపి 2983 సీట్లు ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ కాలేజీల్లోని 50 శాతం సీట్లు అలిండియా కోటాలో భర్తీ చేస్తారు. ప్రభుత్వ కాలేజీల్లోని మిగతా 50, ప్రైవేట్ కాలేజీల్లోని 50 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తారు. ప్రైవేట్ కాలేజీల్లోని మిగతా 50శాతం అంటే 741 పీజీ మెడికల్ సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేస్తారు. అయితే వాటిలో 374 సీట్లు మేనేజ్?మెంట్? కోటా -1 కిందకి వస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఆ మొత్తం సీట్లలో 85శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులతోనే మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేయాల్సి ఉంటుంది. అంటే 318 సీట్లు అదనంగా రాష్ట్ర విద్యార్థులకు దక్కనున్నాయి. ఓపెన్ కెటగిరిలో కేవలం 56 సీట్లే : కేవలం 56 సీట్లని మాత్రమే ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయాల్సి ఉంటుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని సర్కారు భావిస్తోంది. వైద్య విద్య పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి సంబంధించిన జీవో నేడో రేపో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై టీజూడా(తెలంగాణ జూనియర్ డాక్టర్లు) హర్షం వ్యక్తం చేస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొడంగల్‌లో ఎట్టకేలకు రోడ్డు విస్తరణ సీఎం రేవంత్ ఇంటి నుంచే పనులు మొదలు




హైదరాబాద్: ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్ల విస్తరణ పనులు జోరందుకుంటున్నా యి. హైదరాబాద్, ఇతర జిల్లా కేంద్రాలతో పాటుగా గ్రామాల్లో కూడా రోడ్ల అభివృద్ధి పనులు చేస్తున్నారు. దీని కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ సొంత నియో జకవర్గం కూడా ఈ జాబితాలో చేరింది. కొడంగల్‌లో రోడ్ల విస్తరణ పనులు మొదలవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నుంచే ఈ పనులకు శ్రీకారం చూడుతున్నారు. ఆ వివరా లు.ఎన్నో ఏండ్లుగా విస్తరణకు నోచుకుని కొడంగల్ పట్టణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. ఇక్కడ ప్రధాన రహదారి నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి. సీఎం చొరవతో ఇక్కడ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఈక్రమంలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులు బుధవారం కొడంగల్ వచ్చి.. రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నుంచే రోడ్డు విస్తరణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సీఎం రేవంత్ ఇంటి నుంచి 60 ఫీట్లతో రోడ్డును విస్తరించనున్నారు. రేవంత్ నివాసం నుంచి వినాయక చౌరస్తా మీదుగా. వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డును విస్తరించ నున్నారు. 60 ఫీట్లతో రోడ్డు విస్తరణ పనులు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ వెల్లడించారు. ఈ 60 ఫీట్ల రోడ్డుకు మధ్యలో డివైడర్‌తో పాటుగా సెంట్రల్ లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.కొడంగల్ పట్టణంలో రోడ్లు విస్తరించాలని ఈ ప్రాంత వాసులు ఎప్పటి నుంచో విన్నవించినా లాభం లేకుండా పోయింది. అయితే ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో.. కొడంగల్ రోడ్డు విస్తరణకు ఆటంకాలు తొలగిపోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణ పనులు ప్రారంభం కావడంతో ఇన్నాళ్లు పడిన ఇబ్బందులు తొలగిపోతాయి అంటున్నారు. అయితే కొందరు జనాలు మాత్రం అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం విస్తరణ ఉంటుందా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఇరువైపులా ఉన్న షాపులు, ఇండ్ల యజమానులు తమ నివాసాలు, షాపులను కొల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అనగా అక్టోబర్ 2 తన సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్తున్నారు. సొంత ఊరి ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామం కొండా రెడ్డిపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొనబోతున్నారు. అలానే దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ జూనియర్ పంచాయతీ కార్యదర్శి నియామకాలకు గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల నియామకాల విషయంలో మరో ముఖ్యమైన ఘట్టం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విడుదలైన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామక ప్రక్రియలో భాగంగా.. క్రీడల కోటా కింద పెండింగ్‌లో ఉన్న 172 పోస్టులకు నియామకాలకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గత ఐదేళ్లుగా ఈ నియామకా లు పెండింగ్‌లో ఉండటంతో.. ఎంపికైన క్రీడాకారులకు ఇది పెద్ద ఊరటనిచ్చింది.ఉమ్మడి రాష్ట్రంలో మరియు ఆ తర్వాత తెలంగాణ ఏర్పడిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో దాదాపు 9 వేలకు పైగా జేపీఎస్ నియామకాలు చేపట్టారు. ఈ నియామకాలకు నాలుగు సంవత్స రాల వరకు ప్రొబేషన్ పీరియడ్ విధించారు. ఈ పిరియడ్‌లో వారి పనితీరు, హాజరు, ప్రభుత్వ ఆదేశాల అమలు ఆధారంగా వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరించారు.చాలా మంది జేపీఎస్‌లు తమ ప్రొబేషన్ పీరియడ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని రెగ్యులర్ ఉద్యోగులుగా మారారు. అయితే, వివిధ పరిపాల నాపరమైన లేదా వ్యక్తిగత కారణాల వల్ల మరికొంతమంది ఇంకా క్రమబద్ధీకరణ కాలేదు.జేపీఎస్‌లలో మెరుగైన ఉద్యోగాలు సాధించిన కొందరు వేరే ప్రభుత్వ పోస్టులకు వెళ్లడంతో.. ఆయా పోస్టులు ఖాళీ అయ్యాయి. దీనికి తోడు కొన్ని పోస్టులను ఔట్‌సోర్సింగ్ విభాగంలో నియమిం చారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు.క్రీడల కోటాలో ఉద్యోగం సాధించిన అభ్యర్థుల జాబితా గత కొంత కాలంగా విడుదల కాకపోవడంతో ఈ అంశంపై న్యాయస్థానంలో కేసులు దాఖల య్యాయి. న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు.పూర్తి చేసింది. పంచాయతీరాజ్ శాఖ సంచాలకురాలు సృజన ఎంపికైన 172 మంది అభ్యర్థుల తుది జాబితాను శనివారం విడుదల చేశారు. ఈ నియామక ప్రక్రియ పూర్తవడంపై.. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో క్రీడలకు దక్కుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది.

# పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి



హైదరాబాద్: హైడ్రా అనేది ప్రభుత్వ ఏజెన్సీ కాదు , కేవలం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఏజెన్సీలా పని చేస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక పక్కన మూసీ ఒడ్డున పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ హైడ్రా ఆ పక్కకు చూడట్లేదని తెలిపారు. కేవలం పేదవాళ్ల ఇళ్ల మీదనే హైడ్రా ప్రతాపం అంతా చూపిస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్ గాజులరామారంలో హైడ్రా కూలగొట్టిన పేదల ఇండ్ల స్థలాన్ని, పార్టీ మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కబ్జా చేసిన 11 ఎకరాల స్థలాన్ని జగదీశ్ రెడ్డి పరిశీలించారు.అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇళ్లు కనిపించేవని అన్నారు. ఇప్పుడు మాత్రం రేవంత్ రెడ్డి హైడ్రాతో కూలగొట్టిన పేదల ఇండ్ల శిథిలాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ గాజులరామారంలో 11 ఎకరాలు కబ్జా చేస్తే.. అతని మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. చర్యలు తీసుకోకపోగా.. పోలీసులతో ఆ ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి భద్రత కల్పిస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి నిన్న జూబ్లీహిల్స్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే పెన్షన్లు, ఫ్రీ బస్సు, రేషన్ ఉండదని పేదవాళ్లను భయపెడుతున్నాడని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవన్నీ ప్రభుత్వ పథకాలు అని.. వాటిని ఆపడానికి.. అవేమీ నీ అబ్బ సొత్తు కాదని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందని అన్నారు. నిన్ను తరిమికొట్టే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నువ్వు నల్లమల పులివి కాదు.. పోలీసులను అడ్డుపెట్టుకుని తిరుగుతున్న పిల్లివి అని ఎద్దేవా చేశారు.

# జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ



హైదరాబాద్, నవంబర్ 2: తెలంగాణ జాగృతి మరో ప్రకటన చేసింది. జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా మోరం వీరభద్ర రావు, ఉపాధ్యక్షులుగా బుర్ర రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్, కోశాధికారిగా ఘనపురం దేవేంద ర్ లను నియమిస్తున్నట్లు జాగృతి అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా స్పష్టం చేశారు.వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ సమాజ అభ్యున్నతి కోసం, నవ తెలంగాణ నిర్మాణం కోసం శ్రమిస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని కవిత తెలిపారు. నూతన కమిటీకి నియమితులైన బాధ్యులు విద్యారంగ వికాసానికి, టీచర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణం నలుగురిని నరికి చంపి ఆపై తానూ ఆత్మహత్య



వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా లోని కుల్కచర్ల గ్రామం ఆదివారం ఉదయం జరిగిన దారుణ ఘటనతో ఉలిక్కిపడింది. గ్రామానికి చెందిన వేపూరి యాదయ్య అనే వ్యక్తి తన కుటుంబంలోని నలుగురిని అతి దారుణంగా హత్య చేసి.. ఆ తర్వాత తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం యాదయ్య తన ఇంట్లోనే భార్య, ఇద్దరు పిల్లలతో పాటు తన వదినను పదునైన కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ హత్యల తర్వాత యాదయ్య కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణం జరిగిన సమయంలో యాదయ్య చిన్న కూతురు కూడా అక్కడే ఉండగా.. ఆమె తప్పించుకుని పారిపోవడంతో ప్రాణాలతో బయటపడింది.సమాచారం అందుకున్న వెంటనే పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. డీఎస్పీ శ్రీనివాస్ హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి.. స్థానికులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఒకే కుటుంబంలో జరిగిన ఈ ఐదుగురి మరణాలకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు లేదా మరేదైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన కుల్కచర్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎవరిని వదిలే ప్రసక్తే లేదు: రేగా



మణుగూరు, నవంబర్ 2: భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పట్టణంలో జరిగిన బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేసిన దాడిని ఖండిస్తూ పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు సోషల్ మీడియా వేదికగా హాట్ కామెంట్స్ చేశారు. భౌతిక దాడులకు భయపడేది లేదని.. ఎంత రెచ్చకోడితే అంత ఎక్కువ ప్రశ్నిస్తామన్నారు. ఫ్లెక్సీ కట్టినంత మాత్రాన అయ్యేదేంటని.. కాలమే ని ర్ణ ం ౦ ౦ స్ తం ద్ ని చెప్పారు.ఎవరులేని సమయాన భౌతిక దాడులు చేయడం సిగ్గుపడాల్సిన చర్య అని పేర్కొన్నారు. భౌతిక దాడులు పిరికి పందల చర్య అని మండిపడ్డారు. కార్యకర్తలు సమన్వయం పాటించాలని.. భవిష్యత్ తమదేనన్నారు. మణుగూరు పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి నిప్పంటిచారు. దీంతో ఫర్నీచర్ మొత్తం కాలిపోయింది. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో మణుగూరులో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ కార్యాలయంగా.. చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణుల దాడిపై గులాబీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

# ఆయుష్ శాఖలో వి.టి దాస్ సేవలు అభినందనీయం

## టిజిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** : ప్రభుత్వ ఆయుష్ శాఖలో సుధీర్ఘంగా 37 ఏళ్లపాటు మచ్చలేకుంగా ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన వట్టికూటి తిరుపతి దాస్(వి.టి దాస్) సేవలు అభినందనీయం అని ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం(టిజిఓ) ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి ఆయుష్ వైద్యశాల ఫార్మసిస్ట్ వి.టి దాస్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం ఖమ్మం నగరంలోని వివిసి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పని చేసిన ప్రతి చోట తోటి సహెూద్యోగులు,అధికారులు,ప్రజలతో మమేకమై ఉద్యోగ బాధ్యతలను నీతి నిజాయితీతో పాటు,ఓపిక సహనంతో వైద్య సేవలు అందించి,ఉత్తమ ఉద్యోగిగా గౌరవ మర్యాదలు పొందటం గర్వకారణం అని చెప్పారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని,దాస్ శేష జీవితమంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ప్రజలకి వైద్య సేవలు అందిస్తూ గడిచిపోవాలన్నారు.అనంతరం వి.టి దాస్ నర్సుబాయి దంపతులను శాలువా కప్పి,గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిజిఓ నాయకులు డాక్టర్ పగిడికత్తుల విజయ్ కుమార్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, బిఆర్ఎస్ నాయకులు జక్కుల యాదగిరి,అనపర్తి కొండలు,పాల వెంకన్న,గుజ్జ రామకృష్ణ,రమేష్,పలువురు ఉద్యోగ,ఉపాధ్యాయ నాయకులు,గ్రామస్తులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కల్తీ మద్యం కేసు అరెస్ట్‌పై స్పందించిన జోగి రమేష్

**ఎన్టీఆర్ జిల్లా, నవంబర్ 2:** కల్తీ మద్యం కేసులో తన అరెస్ట్ పై వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ తొలిసారి స్పందించారు. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. తానేం నేరం చేయలేదని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనను అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ తొక్కిసలాట జరిగితే స్పందించలేదన్నారు. 10 రోజులుగా తన ప్రమేయం లేదని చెబుతున్నా అన్యాయంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.కాసేపటి క్రితమే నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు అయ్యారు. ఆయనకు ఎక్సైజ్ శాఖ అధికారులు సెర్చ్ వారెంట్ అందజేశారు. రమేష్ ఇంట్లో తనిఖీలు చేసేందుకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామ శివ పేరుతో నోటీసులు ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తన నివాసం నుంచి బయటకు వచ్చిన



జోగి రమేష్ ను తనిఖీలు అనంతరం అరెస్టు చేశారు.అరెస్ట్ చేసినంత మాత్రాన తప్పు చేసారని కాదని వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యం కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం కేసులో తమ ప్రమేయం లేదని చెప్పారు. కక్ష సాధింపులో భాగంగానే అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది తనను, ఇప్పుడు తన తండ్రిని అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ అరెస్టులు ఎల్లకాలం సాగవని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకుంటే మంచిదని చెప్పారు.

# కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన పై ముగ్గురు సభ్యులతో కమిటీ

**శ్రీకాకుళం, నవంబర్ 2:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై విచారణ కొనసాగుతోంది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశాలతో ముగ్గురు సభ్యులతో ఒక కమిటీ కూడా ఈ దుర్ఘటన మీద ఏర్పాటు చేశారు. కమిటీలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, శ్రీకాకుళం కేవీ రమణ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ ఉన్నారు. తొక్కిసలాటకు గల కారణాలను పరిశీలించి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే.ఇలా ఉండగా, కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనమైన విషయం విదితమే. 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఈ ప్రమాదంలో చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యా యి. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది.భక్తుల రద్దీ తో మెట్ల రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరు పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# కాశీబుగ్గ బాధితులకు ఆర్థిక సాయం - రూ.15 లక్షలు ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

**శ్రీకాకుళం, నవంబర్ 2:** ఊహించని విధంగా పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతోనే కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగిందని మంత్రి లోకేశ్ వివరించారు. దుర్ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఆయన హుటాహుటిన శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గకు చేరుకున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని లోకేశ్ పరిశీలిం చారు.ఈ ఘట నలో మృతి చెందిన కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తా మని ఆయన ప్రకటించారు. అనంతరం పలాస సీహెచ్‌సీ కి(కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు) వెళ్లి క్షతగాత్రులను పరామర్శి ంచి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట : ఈ దేవాలయాన్ని(కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయం) 92 ఏళ్ల పండా సొంత నిధులతో నిర్మించారని మంత్రి లోకేశ్ తెలిపారు. స్థానిక అధికారులు, పోలీసులకు ఇంతమంది వస్తారని తెలియదని, సాధారణంగా ఉదయం 6-12, మధ్యాహ్నం 3గంటల నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారని వివరించారు. ఉదయం వెళ్లాల్సిన భక్తులు ప్రవేశమార్గంలో వెళ్లారన్నారు. రద్దీ అనూహ్యంగా పెరగడంతో 11.30కు గుడి లోపలకు వెళ్లే



మార్గం మూసేశారని ఆయన వివరించారు. లోపల ఉన్న భక్తులు దర్శనం చేసుకొని బయటకు వస్తుండగా, బయట ఉన్నవారిలో కొంతమంది లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. రాకపోకలకు ఒకే మార్గం ఉండడంతో తోపులాట జరిగిందన్నారు. పై మెట్లమీద ఉన్నవారు కిందకు పడిపోయారుని చెప్పారు.అందర్నీ అప్రమత్తం చేశాం : భక్తులు ఎక్కువగా వచ్చే ఆలయాల్లో బ్యారికేడ్ల ఫౌండేషన్ 6 అంగుళాల వరకు వేస్తారు. కానీ, ఇక్కడ రెండున్నర అంగుళాలే వేశారని మంత్రి లోకేశ్? తెలిపారు. బ్యారికేడ్ల తర్వాత నేరుగా కాంక్రీట్ ఉందని, అటువైపు పడినవారు ఇబ్బంది పడ్డారని వివరించారు. కొంతమంది చనిపోయారన్నారు. తనకు విషయం తెలియగానే మొదట పలాస ఎమ్మెల్యే శిరీష, తర్వాత మంత్రి అచ్చెన్నాయుడికి ఫోన్ చేశానని లోకేశ్ వివరించారు. అధికారులతో మాట్లాడానని తెలిపారు. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి బాధితులను ఆస్పత్రులకు తరలించారని ఆయన తెలిపారు. ఘటన జరిగినప్పుడు సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఉన్నార న్నారు.కదిరిలో ల్యాండ్ అవ్వగానే ఆయనతో మాట్లాడినట్లుగా లోకేశ్ తెలిపారు. అప్పట్నుంచి సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కేంద్ర సాయంతో కలిపి రూ.17లక్షల పరిహారం : కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన తొమ్మిది మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు కలిపి రూ.17 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ మీడియాకు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.3 లక్షలు, కేంద్రం ఇచ్చే రూ.50 వేలు కలిపి రూ.3.50 లక్షలు ఇస్తామన్నారు. మృతుల కుటుంబాలకు మట్టిఖర్చుల కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు. చనిపోయిన వారిలో ముగ్గురు టీడీపీ సభ్యులున్నారని, వీరికి అదనంగా ప్రమాద బీమా కింద పార్టీ తరఫున రూ.5లక్షల చొప్పున ఇస్తామని ఆయన వెల్లడించారు.

# కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం తప్పేది

**శ్రీకాకుళం:** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తొక్కిసలాటలో 8 మంది మహిళలతో పాటు ఒక యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ఇది అకారణంగా జరిగిన ఘటన అని చెప్పుకొచ్చారు. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం తప్పేదని పేర్కొన్నారు. ఆలయ నిర్మాత పాండే ఓ మంచి ఉద్దేశ్యంతో ఆలయం నిర్మించారని గుర్తు చేశారు. కానీ ఆలయ నిర్మాణంలో సాంకేతిక సలహాలు తీసుకోలేదని వివరించారు.కాశీబుగ్గ మృతుల కుటుంబాల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. 7 అడుగుల ఎత్తునుంచి పక్కనున్న రెయిలింగ్‌పై ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఘటనపై వెంటనే మంత్రులును, అధికారులను అలర్ట్ చేశారని పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కలెక్టర్ ఇప్పటికే విచారణ కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలో ఘటనకు సంబంధించి నివేదికను వెల్లడిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.



# జోగి రమేష్, జగన్ లింకులు బయటకు వస్తాయి

**విజయవాడ:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. తప్పులు చేయడం, సమర్థించుకోవడం వైసీపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ జైలుకు వెళ్లడం ఖాయమని ఎప్పుడో తేలిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోగి రమేష్ ఒక బచ్చా... ఆయన గురించి ఆలోచన చేయడం సీఎం చంద్రబాబుకు అవసరం లేదని తెలిపారు. జనార్ధన్ రావు ఇచ్చిన సమాచారంతో జోగి రమేష్‌ను అరెస్టు చేశారని స్పష్టం చేశారు. విచారణలో జోగి రమేష్. మాజీ సీఎం జగన్ పేరు చెబుతారని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు, లోకేశ్‌లకు అరెస్టుతో సంబంధం లేదని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. జోగి రమేష్‌కు బీసీ కార్డు వేసుకోవడానికి సిగ్గుండాలని విమర్శించారు. దోచిన ఆస్తులను బీసీలకు పంచి పెట్టాలన్నారు. జగన్‌కు కూడా ఈ నకిలీ మద్యం కేసులో పాత్ర ఉందని తెలిపారు. మద్యం కుంభకోణం కేసులో కూడా తాడేపల్లి ప్యాలెస్‌కు డబ్బు చేరినట్లు అధికారులు నిర్ధారించారన్నారు. అసలు ఈ నకిలీ మద్యం వ్యవహారం గత ప్రభుత్వంలో ఎందుకు బయట పెట్టలేదని నిలదీశారు.బాబాయిని చంపలేదని, రూ.42 వేలకోట్లు దోచుకోలేదని జగన్ ప్రమాణం చేస్తే తప్పు చేయనట్లేనా.. అని వెంకన్న ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్, దొంగ ప్రమాణాలు, దోచుకోవడం వంటివి జగన్‌కే తెలుసని ఆరోపించారు. జగన్ పెద్ద దొంగ, జోగి రమేష్ లాంటి వాళ్లు చిన్న దొంగలు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉంటే రంకెలు వేసే రమేష్.. ఇప్పుడు పోలీసులు రాగానే బాత్రూమ్‌లో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే అరెస్టు చేయండి అన్న రమేష్.. ఇప్పుడు చంద్రబాబు వల్లే అరెస్టు అనడం ఏమిటని చెప్పుకొచ్చారు. ఈ రాష్ట్రాన్ని నాశనం చేసిన వారిలో జగన్, జోగి రమేష్ వంటి వారు చాలా మంది ఉన్నారన్నారు.జనార్ధన్ రావుతో జోగి రమేష్‌కు లింకు ఉందని అధికారుల విచారణలో తేలిందని వెంకన్న స్పష్టం చేశారు. ఇప్పుడు జోగి రమేష్‌కు, జగన్‌కు ఉన్న లింకు బయటకు రాబోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ పూర్తి అయితే.. ఇంకా పెద్ద వాళ్ల పేర్లు బయటకు వస్తాయన్నారు. వైసీపీ నేతలు.. కల్తీ మద్యం పేరుతో ప్రజలకు స్లో పాయిజన్ ఇచ్చారని మండిపడ్డారు. వారి ప్రాణాలు తీసి.. డబ్బులు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ ఈ కేసులో కీలక నిందితుడని ఆయన చెప్పుకొచ్చారు.మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లావాదేవీలు లేకుండా చేసి కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అని వెంకన్న ఆరోపించారు. జగన్ డైవర్షన్ రాజకీయాలు చేయడంలో దిట్ట అని విమర్శించారు. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వారికే అలవాటని దుయ్యబట్టారు. టీడీపీ డీఎన్ఏలో ఎటువంటి మోసాలు లేవని స్పష్టం చేశారు. కల్తీ మద్యం కేసులో పాత్రధారులు, సూత్రధారులు అందరూ జైలుకు వెళ్లడం ఖాయమని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న వెల్లడించారు.




# నా భర్తను కావాలనే ఇరికించారు

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కాంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టుపై ఆయన సతీమణి శకుంతల స్పందించారు. నకిలీ మద్యం వ్యవహారంలో తన భర్త పాత్ర ఏమీ లేదని తెలిపారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కావాలనే జోగి రమేశ్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. దుర్గమ్మ సాక్షిగా ఏ తప్పు చేయలేదని ప్రమాణం చేసినప్పటికీ మండిపడ్డారు.తన భర్తపై చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ కక్ష పెట్టుకు న్నారని జోగి శకుంతల అన్నారు. గతంలో అగ్రి గోల్డ్ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇప్పుడు కావాలనే నకిలీ మద్యం కేసులో ఇరికించారని అన్నారు. ఇవాళ ఉదయం తమ ఇంటికి వచ్చిన పోలీసులు, తలుపులు మూ సేసి దౌర్జన్యంగా వ్యహరించారని అన్నారు. పైన దేవుడు ఉన్నాడని, అందరికీ కుటుంబాలు ఉన్నా యని అన్నారు. అన్నింటినీ దేవుడే చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. మాకు న్యాయం జరుగ ుతుందని ఆశిస్తున్నామంటూ వ్యాఖ్యానించారు.ఇక జోగి రమేశ్ కుమారుడు రాజీవ్ మాట్లాడుతూ.. పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. మా నాన్నను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణ జరపాలని, మా నాన్నకు లై డిటెక్టర్ టెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.




# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాడినికే జోగి రమేష్ అక్రమ అరెస్ట్

**అమరావతి :** ఏపీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి తప్పించు కోవడానికి చంద్రబాబు బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 18 నెలలుగా ప్రభుత్వం మీది. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారేని ఆరోపించారు.నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ వైసీపీ నాయకులపై బురదచల్లి అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి జోగి రమేష్ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు.నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగిరమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోందని పేర్కొన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ మాఫియా వ్యవహారాలపై మీరే విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.



# కాశీబుగ్గ విషాదం ప్రైవేటు ఆలయాలపై ప్రభుత్వం కీలక ప్రకటన

**శ్రీకాకుళం, నవంబర్ 2:** కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విషాదకర సంఘటన వెలుగు చూసింది. కార్తీక ఏకాదశి, శనివారం ఇలా అన్ని కలిసి రావడంతో.. పెద్ద సంఖ్యలు భక్తులు దర్శనానికి తరలి వచ్చారు. ఒకేసారి వేల సంఖ్యలో భక్తులు ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో. శనివారం ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగింది. ఈ ఘటనలో 9మంది చనిపోయారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు కాగా.. ఓ బాలుడు కూడా ఉన్నారు.హరిముకుంద పండా అనే వ్యక్తి ఈ ఆలయాన్ని నిర్మించారు. 4 నెలల క్రితమే దీన్ని ప్రారంభించారు. నాటి నుంచి ఇప్పటి వరకు ఏ రోజు కూడా కనీసం 2 వేల మంది భక్తులు రాలేదు. అలాంటిది శనివారం నాడు కార్తీక ఏకాదశి కలిసి రావడంతో.. 15 వేల మందికి పైగా భక్తులు తరలి వచ్చారు. దీంతో తోపులాట జరిగి విషాదానికి దారి తీసింది. ఈసంఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తోన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో చోటు చేసుకున్న విషాదంపై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాశీబుగ్గలోని ఆలయాన్ని ఓ ప్రైవేటు వ్యక్తి సొంత నిధులతో నిర్మించి నిర్వహిస్తున్నారని.. దీనికి దేవాదాయ శాఖతో ఎలాంటి సంబంధం లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ ఆలయం కేవలం 2 వేల మంది భక్తుల రద్దీని మాత్రమే తట్టుకోగలుగుతుంది. కానీ శనివారం నాడు ఏకంగా 25 వేల మంది భక్తులు దర్శనానికి తరలి రావడంతోనే ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు.దైవ దర్శనానికి వచ్చిన భక్తులు ఇలా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం బాధకరమని తెలిపారు. సంఖ్యలో భక్తులు దర్శనానికి తరలి వస్తారని.. దేవాదాయ శాఖ, అక్కడి అధికారులతో పాటు.. ఆలయం నిర్మించిన వ్యక్తికి కూడా తెలియదని మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా తీవ్ర నష్టం జరిగింది అన్నారు. ఇకపై భవిష్యత్తులో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలానే ప్రభుత్వం కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించింది.




# జగన్ హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే గాలికొదిలేశారు

**పశ్చిమగోదావరి, నవంబరు2 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంత్రి నిమ్మల రామానాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. (ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన లక్ష్మీపాలెం, గంగడపాలెం గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ క్రమంలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకి ప్రభుత్వ సహాయం అందజేశారు. అలాగే, మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం,5 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాథుడే లేరని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో తీరని నష్టం కలిగిందని చెప్పుకొచ్చారు. తుఫాను చర్యలపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ అధికారులనిచ మంత్రులని అప్రమత్తం చేశారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వంలో తుఫాన్ తీరం దాటిన మరుసటి రోజు నుంచే సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.గత వైసీపీ పాలనలో ప్రకృతి విపత్తులు వస్తే, సాయం మాట అటు ఉంచి కనీసం పలకరించే నాధుడే లేరని విమర్శించారు. నాడు జగన్ గాలిలో పర్యటించి ఇచ్చిన హామీలు గాలిలోనే కలిసిపోయాయని ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, నేడు రూ.20 వేలకు పెంచి ఇచ్చామని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు.



# దంచేసిన సుందర్ సిరీస్ సమం చేసిన భారత్




పొట్టి సిరీస్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. గెలవక తప్పని మ్యాచ్‌లో సమిష్టి ప్రదర్శనతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టింది. కంగారులు నిర్దేశించిన 187 పరుగుల ఛేదనలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24), తిలక్ వర్మ(2 9)లు దూకుడుగా ఆడారు. నాథన్ ఎల్లిస్ మూ డు వికెట్లు తీసినా ఆసీస్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్). డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన వాషీ.. జితేశ్ శర్మ(22 నాటౌట్) జతగా ధనాధన్ ఆడి అద్భుత విజయాన్ని అందించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షార్పణం కాగా.. ఇరుజట్లు చెరొక విజయంతో 1-1తో సమంగా ఉన్నాయి.ఆసియా కప్ ఛాంపియన్‌గా తొలి టీ20 సిరీస్ ఆడుతున్న భారత జట్టు విజయంతో సిరీస్‌లో నిలిచింది. రెండో మ్యాచ్‌లో పేస్‌కు పడిపోయిన టీమిండియా ఈసారి పక్కా వ్యూహంతో ఆసీస్‌ను దెబ్బకొట్టింది. విజయంతో సిరీస్‌లో ముందంజ వేయాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలకు చెక్ పెట్టింది.ఎల్లిస్ దెబ్బతీసినా.మూడో టీ20లో ఆస్ట్రేలియాను కట్టడి చేసిన భారత్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(25) సిక్సర్లతో దడ పుట్టించాడు. తొలి ఓవర్లోనే సిక్సర్ల్ బాదిన అభిషేక్.. సీన్ అబాట్ వేసిన రెండో ఓవర్ చివరి మూడు బంతులను 4, 6, 4 గా మలిచాడు. అయితే.. రెండో టీ20లో హేజిల్‌వుడ్ మాదిరిగా నాథన్ ఎల్లిస్(3-36) ఈసారి దెబ్బకొట్టాడు. చితక్కొడుతున్న అభిషేక్‌ను షార్ట్‌పిచ్ బంతితో బోల్తా కొట్టించిన ఎల్లిస్ కాసేపటికే ఫామ్‌లో లేని శుభ్‌మన్ గిల్(15)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. మూడు వికెట్లు పడినా తనదైన షాట్లతో అలరించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(24) టిమ్ డేవిడ్ ఓవర్లో మిడాన్ దిశగా సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.ప్రధాన ఆటగాళ్లు ఔటైనా.. తిలక్ వర్మ(29) జతగా అక్షర్ పటేల్(17) ధనాధన్ ఆడాడు. నాలుగో వికెట్‌కు 35 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఎల్లిస్ విడదీశాడు. అయినా సరే.. వాషింగ్టన్ సుందర్(49 నాటౌట్) మాత్రం తడబడకుండా అబాట్ వేసిన 14వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు వరుసగా 4, 6, 6 తో 19 రన్స్ పిండుకున్నాడు. కానీ.. ఆ మరుసటి ఓవర్లోనే బార్ట్‌లెట్ సంధించిన స్లో డెలివరీకి తిలక్ వికెట్ కీపర్‌కు దొరికాడు. జితేశ్ శర్మ(22 నాటౌట్) అండగా మరో వికెట్ పడకుండా జట్టును గెలిపించారు. 19వ ఓవర్ మూడో బంతికి జితేశ్ బౌండరీ బాదడంతో 5 వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టీ20 నవంబర్ 6న జరుగనుంది.డేవిడ్, స్టోయినిస్ చెరేగగాటాస్ ఓడి బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు ఆరంభంలో ఆస్ట్రేలియాను ఒత్తిడిలోకి నెట్టింది. అర్షదీప్ సింగ్ (3-35) విజృంభణతో మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును టిమ్ డేవిడ్(74), మార్కస్ స్టోయినిస్(64) అర్ధ శతకాలతో ఆదుకున్నారు. టాపార్డర్ విఫలమైనా జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్న ఈ ఇద్దరూ పెద్ద షాట్లతో విరుచుకపడి స్కోర్ వంద దాటించారు. డేవిడ్ ఔటయ్యాక గేర్ మార్చిన స్టోయినిస్.. మాథ్యూ షార్ట్(26 నాటౌట్) దంచేశాడు. దాంతో.. కంగాఊ టీమ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి186 పరుగులు చేసింది.

# టీమిండియాను ఫైనల్ చేర్చిన రియల్ లైఫ్ కబీర్ ఖాన్



ఇది ఎవరూ రాయని కథ. ఎవరికీ తెలియని కథ. ఇది భారత జట్టు జెర్సీని ఎప్పుడూ ధరించని.. దేశం తరపున ఆడిన వారు సైతం సాధిం చలేని విజయాన్ని సాధించిన ఓ ఆటగాడి విజయ గాథ. అతనికి మైదా నంలో అవకాశం రాదు. కానీ, ఇతరులకు ఆ అవకాశాన్ని అందించాడు. భారత జట్టును ప్రపంచకప్ ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. హ్యాట్రిక్ పరాజయాలు ఎదురైనా మీరే విజేతలు అంటూ జట్టును ముందుండి నడించింది ఒకే ఒక వ్యక్తి. అతడే అమోల్ మజుందార్. ఈయనే భారత మహిళల జట్టు కోచ్. ఈ ఆయన మాజీ డొమెస్టిక్ క్రికెటర్. అమోల్ మజుందార్ తాను క్రికెట్ ఆడే రోజుల్లో చాలా పోరాటమే చేశాడు. పరుగుల వరద పారించినా టీమిండియాలో చోటు దక్కలేదు. అమోల్ స్టోరీ ఏంటో తెలుసుకుందాం.మజుందార్ బాల్యం నుంచే నిరీక్షణ. మజుందార్ జీవితం నిరీక్షణతో ప్రారంభమైంది. 1988లో 13 ఏళ్ల వయసులో.. స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ అయిన హారిస్ షీల్డ్ సందర్భంగా నెట్స్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం నిరీక్షించాడు. ఆ రోజే అమోల్ జట్టులో ఆడుతున్న సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లి 664 పరుగుల చారిత్రాత్మక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ రోజు ముగిసింది. ఇన్నింగ్స్ కూడా డిక్లేర్ చేశారు. కానీ, అమోల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ సంఘటన అతని జీవితానికి చిహ్నంగా మారింది. బ్యాటింగ్ చేసే అవకాశం అమోల్‌కు ఎప్పుడూ అవకాశం దక్కలేదు. 1993లో బాంబే (ప్రస్తుత ముంబయి) తరపున ఫస్ట్ క్లాస్ అరంగేట్రం చేసిన సమయంలో తన తొలి మ్యాచ్‌లోనే 260 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. అది ప్రపంచంలో ఏ ఆటగాడికైనా అత్యధిక తొలి స్కోరు. అతను ఓ గొప్ప బ్యాట్స్‌మెన్ అవుతాడని అంతా భావించారు. కానీ, విధి వేరేలా ఉంది. రెండుదశాబ్దాలకుపైగా కెరీర్‌లో అమోల్ 11వేల పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. కానీ, భారతదేశం తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. టెండూల్కర్, ద్రవిడ్, గంగూలీ, లక్ష్మణ్ వంటి దిగ్గజాలతోనే కెరియర్ ప్రారంభించాడు. వారి నీడలో మజుందార్ కనుమరుగయ్యాడు.తండ్రి చెప్పిన ఒక్క మాటతో.2002 నాటికి దాదాపుగా టీమిండియాలో చోటు దక్కుతుందనుకున్న ఆశను వదులుకున్నాడు. ఎంత రాణించినా సెలెక్టర్లు విస్మరిస్తూనే వచ్చారు. దాంతో ఒక దశలో తనకు ఎప్పుడు అవకాశం వస్తుందో అర్థం కాలేదు. ఆ సమయంలో అమోల్ తండ్రి అనిల్ మజుందార్ 'ఆటను ఆపేయొద్దు. నీలో ఇంకా క్రికెట్ మిగిలి ఉంది' అని చెప్పాడు. ఈ ఒక్క మాట అమోల్ జీవితాన్ని మార్చేసింది. మళ్లీ క్రికెట్ ఆడి 2006లో ముంబయి తరపున రంజీ ట్రోఫీని గెలిచాడు. ఈ సమయంలో యువ ఆటగాడు రోహిత్ శర్మకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో తొలి అవకాశం ఇచ్చాడు. అమోల్ మొత్తం 171 మ్యాచుల్లో 11,167 ఫస్ట్-క్లాస్ పరుగులు చేశాడు. రెండు దశాబ్దాలలో 30 సెంచరీలు చేసినప్పటికీ భారత జట్టు తరపున ఆడే అవకాశం దక్కపోవడం గమనార్హం.2014లో అమోల్ రిటైర్‌మెంట్ సమయంలో సచిన్ టెండూల్కర్ మజుందార్ ఆటకు నిజమైన సేవకుడు అని ప్రశంసించాడు. కానీ, అమోల్ హృదయం అంతా శూన్యంతో నిండిపోయింది. 'నేను ఎప్పుడూ భారత జాతీయ జట్టు తరపున ఆడలేదు. అదే నేను మిస్ అయిన ఏకైక విషయం' అని తెలిపాడు. 2014లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత కోచింగ్ మార్గాన్ని ఎంచుకున్నాడు. నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లతో పనిచేశాడు. తక్కువ మాట్లాడుతూ.. ప్రతిదీ లోతుగా అర్థం చేసుకునే కోచ్‌గా మంచి ప్రశంసలు అందుకున్నాడు. 2023 అక్టోబర్‌లో భారత మహిళా క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నియామకమయ్యాడు. భారత జట్టు తరపున ఎప్పుడూ ఆడని వ్యక్తిని కోచ్ ఎలా చేస్తారని చాలా మందిని ప్రశ్నించారు. కానీ, రెండేళ్ల తర్వాత ప్రశ్నించిన వ్యక్తులు తలదించుకుంటున్నారు.

# అంతర్జాతీయ టీ20లకు కేన్ విలియమ్సన్ గుడ్‌బై




**హైదరాబాద్:** స్టార్ క్రికెటర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌టీ20లకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతానని స్పష్టం చేశాడు. 2011లో జింబాబ్వేపై టీ 20ల్లోకి ప్రవేశించిన కేన్ మామ.. అంతర్జాతీయంగా 93 టీ20లు ఆడి 2,575 పరుగులు చేశాడు. ఇందులో 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 95. చివరి మ్యాచ్‌ను 2024లో ఇంగ్లాండ్‌పై ఆడాడు. కివీస్ తరపున టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. 2021లో న్యూజిలాండ్ జట్టును ప్రపంచకప్ ఫైనల్‌ను తీసుకొచ్చాడు. 2016 ప్రపంచకప్‌లో జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. 75 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యాన్ని వహించాడు.కాగా, తన అతర్జాతీయ టీ20 కెరీర్ పట్ల కేన్ విలియమ్సన్ సంతృప్తి వ్యక్తం చేశాడు. ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. ఈ ఫార్మట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయమని భావించానని, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తే.. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టు కూర్పుపై సెలెక్టర్లకు ఓ స్పష్టత ఏర్పడుతుందన్నాడు. మున్ముందు జట్టు ఆడబోయే సిరీస్‌లకు సన్నద్ధం కావాల్సి ఉందని, మెకరికల్లాంటి యువ క్రికెటర్లకు అవకాశం లభిస్తుందని తెలిపాడు. మిచెల్ శాంట్నర్‌ను అద్భుతమైన కెప్టెన్‌గా అభివర్ణించాడు.

# ఆటోకు పండుగ కిక్కు కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు



దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. శనివారం ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్టు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు.అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నీస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంగ్జ్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది.ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి.నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకుపోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

## జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి




అక్టోబర్ నెలకుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.87 లక్షల కోట్లతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయని తెలిపింది. కానీ, ప్రస్తుత సంవత్సరంలో ఇంత కనిష్ఠ స్థాయి వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. సరాసరిగా ఈ ఏడాది 9 శాతం వృద్ధి నమోదైంది. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ 375 ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చేలా తీసుకున్న నిర్ణయంతో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ధరలు భారీగా తగ్గాయి.గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా వసూలైనవి రూ.1.45 లక్షల కోట్లు కాగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుతో రూ.50,884 కోట్లు సమకూరాయి. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ.1.86 లక్షల కోట్లకు చేరుకోగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం ఎగబాకి రూ.1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడం వల్లనే జీఎస్టీ వసూళ్లు ఈ మాత్రమైన నమోదయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి భారీ జీఎస్టీ రేట్ల కోతలు అమలులోకి వచ్చినప్పటికీ పన్ను వసూళు మాత్రం స్వల్పంగా పెరిగాయని, ఈ డిమాండ్ క్రమంగా పెరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రైస్ వాటర్‌హౌజ్ అండ్ కో ఎల్‌ఎల్‌పీ పార్ట్‌నర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రాష్ట్రాల్లో పెరిగిన వసూళ్లుపలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హార్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ఆయా రాష్ట్రాల్లో తయారీరంగం, సర్వీసెస్, పండుగ సీజన్ కూడా తోడవడం కలిసొచ్చిందని జలాన్ చెప్పారు. ముఖ్యంగా వాహన ధరలు భారీగా పడిపోవడం, పండుగ సీజన్ కూడా కావడంతో ఎగబడి కొనుగోళ్లు జరిపారు. అలాగే ఎఫ్‌ఎంసీజీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ విభాగాలు అంచనాలకుమించి రాణించినట్టు చెప్పారు.


# స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఇవి తెలుసుకోండి

అన్ని పెట్టుబడులు రాబడిని తెస్తాయని కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. ఇది స్టాక్‌లకుచ, కొత్త వ్యాపారాలకు చాలా బలంగా వర్తిస్తుంది. ఏ రకమైన



వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలో, ఏ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలో నిర్ణయించడం అంత సులభం కాదు. ఏదో ఒక ప్రభావంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. ఇది వ్యాపారం లేదా స్టాక్ గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేయకపోయినా, గుడ్డిగా ఇన్వెస్ట్ చేసినా దారుణంగా నష్టపోతారు. కొన్ని ముఖ్యమైన అంశాలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం. స్టాక్ పెట్టుబడిదారులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలేంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.మునుపటి ఆదాయ వృద్ధిగత 3-5 సంవత్సరాలలో కంపెనీ ఎంత ఆదాయ వృద్ధిని సాధించిందో చెక్ చేయండి. అందుకోసం రెండంకెల అనువైనది. కొన్ని కంపెనీలు చాలా ఎక్కువ ఆదాయం, లాభాలను చూపిస్తున్నాయి. కానీ, వారి వద్ద నగదు ఉండదు. ప్రతిదీ వర్కింగ్ క్యాపిటల్ కోసం ఉపయోగిస్తారు. ఒక కంపెనీ తన నికర లాభాన్ని నగదు ప్రవాహంగా మారుస్తుందో లేదో చూడండి.వీటికి ప్రాధాన్యత ఇవ్వండి.ఎంత పోటీ ఉందో చూడండమీరు చూస్తున్న స్టాక్ మార్కెట్‌ను చూడండి. అందులో ఎన్ని కంపెనీలు వ్యాపారం చేస్తున్నాయో, ఎంత పోటీ ఉందో చూడండి. పోటీ ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. అక్కడి కంపెనీలు ఎంత ఆదాయం సంపాదిస్తున్నాయో, ఎంత లాభం పొందుతున్నాయో చూడండి.

# జెప్టోలో ఇక నుంచి ఆ ఛార్జీలు ఉండవు




క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కంపెనీ అన్ని ఆర్డర్‌లపై హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ ఫీజులు, రెయిన్ ఛార్జీలను పూర్తిగా తొలగించింది. ఇంకా రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు డెలివరీ ఇప్పుడు పూర్తిగా ఉచితం. ఇది బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి దిగ్గజాల మధ్య జరుగుతున్న ధరల పోటీలో నిలబడేందుకు జెప్టో ఈ నిర్ణయం తీసుకుంది.జెప్టో కొత్త ఆల్ న్యూ జెప్టో ఎక్స్‌పీరియన్స్ కింద కస్టమర్‌లు ఇప్పుడు ఏ ఆర్డర్‌పైనా హ్యాండ్లింగ్ ఫీజులు, సర్జ్ లేదా రెయిన్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే ఎక్కువ ఆర్డర్‌లపై డెలివరీ ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.99 కంటే తక్కువ ఆర్డర్‌లపై రూ.30 డెలివరీ ఫీజు మాత్రమే వసూలు చేయబడుతుంది, కానీ ఇప్పుడు చిన్న కార్ట్ ఫీజు లేదా అదనపు ఛార్జీ ఉండదు. ప్రత్యేకత ఏమిటంటే జెప్టో ఉచిత డెలివరీ పరిమితి రూ.99 దాని అన్ని పోటీదారుల కంటే తక్కువగా ఉంది. సిగరెట్లు, పొగాకుపై కన్వీనియన్స్ ఫీజును కూడా కంపెనీ తొలగించింది.మార్కెట్ వాటా కోసం పోరాటంజెప్టో జీరో-ఫీ మోడల్ మార్కెట్ వాటాను పెంచుకునే వ్యూహంలో భాగమని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలికంగా అటువంటి ఉచిత మోడల్‌ను నిర్వహించడం సవాలుగా ఉంటుంది ఎందుకంటే ఇది లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతానికి ఇది కస్టమర్లకు గొప్ప వార్త. తక్కువ ధరలు, ఉచిత డెలివరీ, ఇబ్బంది లేని ఆర్డరింగ్‌ను ఆస్వాదించండి.

# హీరోగా 100 సినిమాలు.. ఇక ఏ పాత్ర అయినా చేస్తా: రాజశేఖర్

హీరోగా దాదాపు వంద చిత్రాలు పూర్తి చేశానని, ఇకపై ఎలాంటి పాత్ర వచ్చినా చేయాలని నిర్ణయించుకున్నట్లు సీనియర్ నటుడు రాజశేఖర్ తెలిపారు. తాజాగా రాజశేఖర్ తన కెరీర్, ఆరోగ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు ఖాళీగా ఉండటం అస్సలు నచ్చదని, పని లేకపోతే జైలులో ఉన్నట్లుగా అనిపిస్తుందని అన్నారు. శర్వానంద్ హీరోగా నటించిన 'బైకర్' సినిమా గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. ఈ చిత్రంలో రాజశేఖర్ ఓ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "గతంలో ఓ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, అక్కడి ఫొటోగ్రాఫర్ ఒకరు 'మీ చేతి నిండా పని ఉంది, మీరు చాలా లక్కీ' అన్నారు. ఆ రోజు ఆ మాటకు విలువ పెద్దగా అర్థం కాలేదు. కానీ ఇప్పుడు దాని ప్రాముఖ్యత అర్థమవుతోంది. కరోనా సమయంలో నేను నడవలేని పరిస్థితికి వెళ్లాను. రెండు, మూడు నెలల్లో కోలుకున్నా, పని చేయాలనే తపన మాత్రం తగ్గలేదు," అని వివరించారు. "చాలా కథలు విన్నాను, కానీ ఏవీ నచ్చలేదు. ఆ నిరాశలో ఉన్నప్పుడు దర్శకుడు అభిలాష్ 'బైకర్' కథతో నా దగ్గరకు వచ్చారు. ఈ స్క్రిప్ట్ నాకు ఎంతగానో నచ్చింది. ఓ నటుడిగా ప్రతిరోజూ సెట్ నుంచి ఎంతో సంతృప్తితో ఇంటికి వెళ్లేవాడిని," అని పేర్కొన్నారు. ఈ సినిమా గ్లింప్స్ ముందే చూసి ఉంటే, తానే హీరో పాత్రను అడిగేవాడినంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ఇదే వేడుకలో తాను చాలాకాలంగా ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్)తో బాధపడుతున్నానని రాజశేఖర్ వెల్లడించారు. అందుకే వేదికపై మాట్లాడటానికి మొదట కాస్త ఇబ్బంది పడ్డానని అన్నారు.

కాగా, అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# శ్రీవారి సేవలో కొత్త దంపతులు.. తిరుమలలో నారా రోహిత్, శిరీష



కొత్త దంపతులు నారా రోహిత్, శిరీష ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నారా రోహిత్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. గత నెల 30న నారా రోహిత్, శిరీషల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో నారా రోహిత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



# షూటింగ్ ముగించుకున్న రామ్ పోతినేని 'ఆంధ్రా కింగ్ తాలూకా'

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కొత్త చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ విజయవంతంగా ముగిసిందని తెలుపుతూ, విడుదల తేదీని కూడా ఖరారు చేశారు. ఈ చిత్రాన్ని నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా రామ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఫైనల్‌గా షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా ఇది. మనమందరం గర్వపడే సినిమా అవుతుంది. త్వరలోనే మీ ముందుకు వస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ సినిమాపై ఆయన పూర్తి సంతృప్తితో ఉన్నట్లు ఈ పోస్ట్ ద్వారా స్పష్టమవుతోంది. అంతేకాకుండా, తన కెరీర్‌లో ఇలాంటి ఒక అందమైన చిత్రాన్ని అందించినందుకు దర్శకుడు పి. మహేశ్ బాబుకు రామ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటనతో రామ్ అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. సినిమా టైటిల్ ఆసక్తికరంగా ఉండటంతో, రామ్ ఈసారి ఎలాంటి కథతో రాబోతున్నాడని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది.

# అవన్నీ అబద్ధాలు, కావాలనే చేస్తున్నారు



'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో మంచి సక్సెస్ అందుకున్న డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు ఒక కాంట్రావర్సీలో చిక్కుకున్నారు. 'హనుమాన్' నిర్మాతలైన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో సహా, పలువురు అగ్ర నిర్మాతలతో ఆయనకు అడ్వాన్సుల విషయంలో గొడవలు జరుగుతున్నాయని, ఈ పంచాయితీ ఫిల్మ్ ఛాంబర్ వరకు వెళ్లిందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ రూమర్స్‌పై ప్రశాంత్ వర్మ చాలా గట్టిగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలని కొట్టిపారేస్తూ అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేశారు. కొన్ని మీడియా పోర్టల్స్, సోషల్ మీడియా ఛానెళ్లు.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ దాఖలు చేసిన ఫిర్యాదును, అలాగే తాను ఇచ్చిన రిప్లైలోని కొన్ని భాగాలను మాత్రమే పట్టుకుని, ఒకపక్షంగా, క్లారిటీ లేకుండా నిజానిజాలు తెలుసుకోకుండా" వార్తలు ప్రచారం చేస్తున్నాయని ప్రశాంత్ వర్మ తీవ్రంగా ఖండించారు. తనకు, ప్రైమ్‌షో సంస్థకు మధ్య వివాదం ఉన్న మాట వాస్తవమేనని, ఆ వివాదం ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ పరిశీలనలో ఉందని వర్మ అంగీకరించారు. ఒక సమస్య ఇండస్ట్రీ ఫోరమ్‌లో పరిశీలనలో ఉన్నప్పుడు, దానికి సంబంధించిన వివరాలను మీడియాలో చర్చించడం కరెక్ట్ కాదని అన్నారు. ఇలాంటి టైమ్‌లో, కేసుకు సంబంధించిన "ఇంటర్నల్ ప్లీడింగ్స్, ఈమెయిల్స్, అగ్రిమెంట్లు, ఆర్థిక వివరాలను" లీక్ చేయడం అనేది, ఛాంబర్ కి అడ్డు తగలడమే అవుతుందని ఆయన అన్నారు. ఇది కేవలం జనాల అభిప్రాయాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు. ఈ వివాదంలో తన వెర్షన్‌ను కూడా ప్రశాంత్ వర్మ చాలా బలంగా వినిపించారు. "నాపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమైనవి, నిరాధారమైనవి కేవలం ప్రతీకార చర్యతో చేస్తున్నవి" అని ఆయన తన స్టేట్‌మెంట్‌లో తేల్చి చెప్పారు. ఇక ప్రొడ్యూసర్లు చెబుతున్నట్లు తాను భవిష్యత్ సినిమాల కోసం అడ్వాన్సులు తీసుకోలేదని, 'హనుమాన్' సినిమాకు గాను తనకు రావాల్సిన వాటా విషయంలోనే అసలు వివాదం నడుస్తోందని అన్నారు. తనకు రావాల్సిన డబ్బులు ఎగ్గొట్టడానికే తనపై ఈ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. చివరగా, ప్రశాంత్ వర్మ మీడియా హౌస్‌లను, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను రిక్వెస్ట్ చేశారు. ఈ విషయంపై క్లారిటీ లేకుండా ఊహించి వార్తలను ప్రచురించడం ఆపాలని, ఫిల్మ్ ఛాంబర్ ఇచ్చే తుది తీర్పు కోసం వేచి ఉండాలని కోరారు.

# షాట్ కు రెడీ అవడానికి మూడు గంటలు పట్టేది

ఒక్కోసారి కొన్ని పాత్రలు ఎంత నచ్చినా అవి చేయడానికి మాత్రం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అయితే ఏ సినిమాలో అయినా హీరోల కష్టంతో పోలిస్తే హీరోయిన్లకు కష్టపడేది తక్కువే ఉంటుంది. చాలా తక్కువ సమయాల్లో మాత్రమే హీరోయిన్ కూడా కష్టపడాల్సి వస్తోంది. ఇప్పుడు బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హాకు కూడా అలాంటి కష్టమే ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. నవంబర్ 7న రిలీజ్ కానున్న జటాధర సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ చేసిన మొదటి సినిమా జటాధర. సుధీర్ బాబు హీరోగా నటించిన జటాధర నవంబర్ 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. జటాధరలో సోనాక్షి ఫీమేల్ లీడ్ గా నటిస్తుండగా, ఈ సినిమాలోని పాత్ర కోసం తానెంత కష్టపడాల్సి వచ్చిందోననే విషయాన్ని చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా ఆమె వెల్లడించారు. కెరీర్లోనే ఛాలెంజింగ్ రోల్ ఎన్నో సినిమాల్లో నటించిన సోనాక్షికి తన కెరీర్లోనే జటాధరలో చేసిన క్యారెక్టర్ ఫిజికల్ గా ఛాలెంజింగ్ గా అనిపించిందని పేర్కొన్నారు. ప్రతీ రోజూ షూటింగ్ కు వెళ్లడానికి రెడీ అవడం కోసం తనకు మూడు గంటలు పట్టేదని, షూటింగ్ కోసం 50 కిలోల నగల్ని ధరించాల్సి వచ్చేదని సోనాక్షి తెలిపారు. ఆ 50 కిలోల నగలు కదలకుండా ఉండేందుకు వాటిని తన శరీరానికి కుట్టించుకున్నట్టు ఆమె చెప్పారు. ఏ రోజూ ఆ ఫీలింగ్ కలగలేదు యాక్షన్ సీన్స్ లో కూడా తాను ఆ భారీ బరువున్న నగలతోనే ఉండాల్సి వచ్చేదని, అది తనకు మోస్ట్ ఛాలెంజింగ్ టాస్క్ అయినప్పటికీ సెట్స్ లో ఉన్న వాళ్లంతా తనను బాగా చూసుకోవడం వల్ల ఆ క్యారెక్టర్ ను ఈజీగా చేయగలిగానని సోనాక్షి చెప్పారు. ఏ



# 'ప్రేమంటే' టీజర్ టాక్: పెళ్లికి ముందు ఊహలు.. పెళ్లి తర్వాత తిప్పలు!

ఈ మధ్య కాలంలో కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. బలగం, కోర్ట్ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత, ప్రియదర్శి వరుసగా కంటెంట్ ఉన్న సినిమాలే చేస్తున్నాడు. ఇక ఇప్పుడు మరో హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నాడు. అదే, 'ప్రేమంటే.. థ్రిల్ యు ప్రాప్తిరస్తు!'. ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమ కనకాల ఒక కీ రోల్‌లో కనిపిస్తున్నారు. నవంబర్ 21న రిలీజ్ కానున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రెస్ నోట్ టీజర్ చూస్తుంటే, ఇది ప్రతీ పెళ్లయిన జంటకు, కాబోయే జంటకు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ లా ఉంది. పెళ్లి చూపుల్లో హీరో (ప్రియదర్శి), హీరోయిన్ (ఆనంది) ఒకరికొకరు తమ మ్యారీడ్ లైఫ్ ఎక్స్‌పెక్టేషన్స్ గురించి చెప్పుకుంటారు. ఇక్కడే డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ అసలు సిసలైన ఫన్ క్రియేట్ చేశాడు. వాళ్లు ఊహించుకున్న దానికి, రియాలిటీలో జరిగేదానికి మధ్య ఉన్న తేడాను చాలా ఫన్నీగా చూపించారు. "నా వల్ల నా భార్యకు ఏ ప్రాబ్లమ్ రాకూడదు" అని హీరో ఆశపడితే, రియాలిటీలో మాత్రం ఇంట్లో టవల్ కట్టుకుని డ్యాన్సులు వేస్తూ, ఆమెను తెగ

